JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

జూలై 2023

తన స్వంతబలమును ఆధారము చేసుకొనకుండా. సంపూర్ణముగా ప్రభువునే

# ఆనుకొను!





ప్రధాన ద్వారము

# ఆనుకొను!

ప్రియమైన యవ్వనహృదయాలకు ప్రియమైన శుభములు!
మనయొక్క జీవితములో సవాలులు, సమస్యలు చుట్టుకొని, మనలను భయపెట్టునప్పుడు, మన యొక్క హృదయము ఎవరిని ఆనుకొనును? ఎవరిని నమ్ముకొని యుండును? గ్రంథములో ఆసా అను యూదులరాజు తాను పరిపాలన చేసిన 10 సంవత్సరాల తరువాత ఒక పెద్ద యుద్ధమును ఎదుర్కొనెను. తనకన్నా 2 రెట్లు పెద్దదైన సేనలు, రథములు ఎదిరించి నిలబడినప్పుడు, ఆసా ఒక అందమైన ప్రార్థనను చేసెను, బలవంతునికైనను బలములేనివానికైనను సహాయము చేయుట మీకు సులభమైన విషయము. ఆసా తన యొక్క రథములను, తన బలమును ఆధారము చేసుకొనక, దేవుడిని ఆయన యొక్క శక్తిని ఆధారము చేసికొని యుండెను.

ఆసా ప్రభువును ఆనుకొనియుండుటవలన, దేవుడు ఆయన కొరకు యుద్ధము చేసెను. Ethiopian Army నశించి ఓటమి పాలయారు. ఇంకా చాలా దోపిడిసొమ్మును తీసుకొని వచ్చారు. ప్రభువును ఆనుకొని యుండుటవలన, దేవుడు భద్రతను కల్పించారు, ఇంకా దోపిడి సొమ్మును అనుగ్రహించారు. ఆయనను ఆనుకొని యుండుటవలన ఎటువంటి లోటు లేకుండా నడిపించారు.

ఈ రోజు కూడా చాలా మంది యవ్వనస్థులు తమ యొక్క చదువును, హోదాను, అనుభవములను ఆధారము చేసుకొని అవి పనికిరానప్పుడు, సోలిపోయి కృంగిపోవుచున్నారు. లేవలేకుండా కృశించిపోవుచున్నారు. ఈ రోజు నీ యొక్క ఆధారము ఎవరిమీదున్నది. ప్రభువును ఆనుకొనియున్నప్పుడు ఆయన మిమ్ములను అన్ని కష్టాలనుండి హెచ్చించి, విజయపథములో నిత్యము నడిపించును.

ఆసా యొక్క రోజులలో దేవుడు ఆయనను దేశములో స్వతంత్రముకొరకు వినియోగించి, ప్రజలు దేవునిపైన విశ్వాసముంచునట్లు సహాయంచేసెను. అదేవిదముగా మిమ్మును హెచ్చించి ఆశీర్వదించును. కాని ఎల్లప్పుడు దేవుడిని ఆధారము చేసుకొనియుండవలెను.

ఆసా యొక్క రోజులలో దేవుడు ఆయనను దేశములో స్వతంత్రముకొరకు వినియోగించి, ప్రజలు దేవునిపైన విశ్వాసముంచునట్లు సహాయంచేసెను. కాని తనయొక్క అంత్యదినములలో ఆసా దేవునికన్నా వైద్యులపై ఆధారపడియుండెను.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా! అంతమువరకు దేవుడిపై ఆధారపడియుండినట్లైతే, భద్రత మాత్రమేకాదు హెచ్చుదలను, ఆశీర్వాదములను ఇచ్చును. దానికన్న పైన భద్రతను, బహుమతులను ఇచ్చును. అంతమువరకు ప్రభువును ఆనుకొనియుండినట్లయితే భ్రమింపజేయు కార్యములను చేయును! పనిచేయి! ఆయన చిత్తము చొప్పున! !

క్రీస్తు పరిచర్యలో
అవినాష్



# THRILL IPL




ఏప్రిల్, మే నెల వచ్చిందంటే ఇండియాలో అందరికి ఒక fever వస్తుంది. అదే I.P.L fever. అన్ని సంవత్సరములను కన్నా ఈ సంవత్సరము hype కొంచెం అధికముగానే ఉండింది. ధీని యొక్క చివరి I.P.L గా కూడా ఉండవచ్చును. అనుటవల్ల కొంచెం అధికముగా ఉండిఉండవచ్చును. 'ఈ సారి కప్ మనదే' అని ఇంతవరకు కప్పును గెలవని జట్టులు, దాని అభిమనులు అంతర్జాల గ్రుపులలో జగడమాడుచున్నారు. ఇటువంటి ఆలోచనలతో ప్రారంభించబడి ఉత్కంఠగా సాగిన పోటీలలో చెన్నై, గుజరాత్ చివరి మ్యాచ్కు వెళ్ళింది. ఈ చివరి పోటి మూడు రోజులు (వర్షకారణములచేత) నడిపింపబడింది. చివరి ఆటలో చివరి బంతివరకు ఎవరు ఆటలో గెలుపొందుదురు అని అంచనావేయలేక పోయాము. చివరి 2 బంతులలో 10 పరుగులు తీస్తేనే విజయము అన్న పరిస్థితిలో చెన్నై జట్టులో స్టార్ ఆటగాడు రవీందర్ జడేజా బరిలో ఉన్నారు. చివరి ఓవరులో 4వ బంతివరకు చక్కగా బౌలింగ్ చేసి 3 రన్నులు మాత్రమే ఇచ్చారు గుజరాత్ జట్టు అటగాడు మోహిత్ శర్మ. చాలామంది గుజరాత్ జట్టే కప్పు గెలుస్తుంది అని అనుకొనియున్నారు.



ఈ పరిస్థితిలో జడేజా మానసిక స్థితి ఎలా ఉండి ఉంటుంది అనేది ఆలోచించి చూడండి. విజయము పొందితే పొగడుతారు; లేదంటే, తీవ్రమైన విమర్శలను ఎదుర్కొనవలసి వచ్చును అయినా కాని ఓటమి చవిచూసివుండవచ్చును. కాని ఆ పరిస్థితిలో నమ్మకము వదలకుండా, 10 పరుగుల విజయమే తన గురిగా ఉంచుకొని తనవైపుగ వచ్చిన బంతులను సిక్సా, ఫోర్గా కొట్టి, చెన్నై జట్టు 5వ సారిగా I.P.L కపును గెలుచుటకు సహకరించాడు.

ప్రియమైన యవ్వనస్థులారా! ఇప్పుడుండే యవ్వనులు చిన్నచిన్నవిషయముల కొరకు (పరీక్షలో ఓటమి, కన్నవారు తిట్టారూ, కోరిన దానిని కన్నవారు తీసి ఇవ్వకపోవడం) తప్పుడు నిర్ణయాలను తీసుకొనుటను వార్తా పత్రికలలో చూచుచున్నాము. అందుకు కారణము: సమస్యలను, సవాలులను ఎదుర్కొనుటకు భయపడి దానికి తగ్గ నిర్ణయాలను తీసుకుంటారు. పరిశుద్ధ గ్రంథములలో దావీదు అనే యవ్వనుడు ప్రభువు. తట్టు తిరిగి, "నీ సహాయముచేత నేను సైన్యములను జయింతును నా దేవుని సహాయమువలన నేను ప్రాకారములను దాటుదును". (2 సమూయేలు 22:30) అని విశ్వాసముతో అన్నారు. అంటే, ప్రభువు ఆయనతో ఉన్న అన్నింటిలో జయము నననుగ్రహించారు. అదే యేసు ఈ రోజు మీ ఓటములను, ఏమార్పులను మార్చును. అందుకు మీరు మీ మార్గమును, జీవితమును ప్రభువుకు అప్పగించుకున్నప్పుడు. ఆయనే అన్నింటిని చూసుకొనును. అన్నింటిని అధిగమించుటకు ధైర్యమును, విశ్వాసముననుగ్రహించును.

"నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను". ఫిలిప్పీయులకు 4:13)






**కాలేబు:** Praise the Lord Brother!

**విజయ్:** Praise the Lord Anna

**కాలేబు:** మీ యొక్క పుట్టుక ఒక అద్భుతమైన పుట్టుక అని విన్నాను. దానిని కొంచెం చెప్పండి?

**విజయ్:** అవును, అన్నా... నేను పుట్టిన 2 వ రోజు చలా బలహీనపడినందువల్ల నన్ను ఇంక్యూబేటర్లో ఉంచారు. కాని ఊపిరి ఆడకుండా మరణించినట్లు నా తల్లిదండ్రులకు వైద్యులు చెప్పారు. మా ఊరికి సుమారు 60 కిలోమీటర్లు దూరం వెళ్లవలేనుకాబట్టి, ప్రక్కనే ఏదైన ఒక చెరువులో పారవేయాలని చుట్టి గట్టి కర్ర సంచిలో ఉంచి మా తాతగారు, అవ్వగారు తీసుకెళ్ళారు.



**కాలేబు:** కష్టంగా ఉన్నది.... మిమ్మల్ని విసిరి వేశారా?

**విజయ్:** లేదు కాని... చెప్తాను... ఎక్కువ దూరము ప్రయాణము చేయవలెను కబట్టి Tea త్రాగుటకు అవ్వగారు, తాతగార కూర్చున్నారు. అప్పుడు ఆ సంచి కొంచెం కదులుటకు ప్రారంభించింది. ఆ అంగడిలో ఉన్నవారందరు సంచిలో ఏమి ఉన్నది? సంచి కదులుచున్నదే అన్న వెంటనే, తాతగారు, అవ్వగారు సంచిని తెరచి చూచినప్పుడు, నాకు ప్రాణమ వచ్చియున్నది. వెంటనే ఆ అంగడిలో నాకు Teaని తీసి ఇచ్చారు అని చెప్పారు.

**కాలేబు:** సరి..... మీ కుటుంబమును గురించి చెప్పనే లేదు? కుటుంబమును గురించి చెప్పండి?

**విజయ్:** మా నాన్న గారిది పాండిచ్చేరి. మా అమ్మగారి ఊరు తిరువళ్ళూరు జిల్లా, పెరియపాళ్యం అను ఊరిలో ఒక చిన్న గ్రామము. ఆ గ్రామములోనే నేను పుట్టి పెరిగాను. ఇప్పుడు నేను పెరియపాళ్యంలోనే నివసించుచున్నాను. నేను నా తల్లిదండ్రులకు రెండవ కుమారుడుని నాకు ఒక అక్క, చెల్లి ఉన్నారు, మా నాన్న గారు ఒక క్రైస్తవుడు, అమ్మగారు యేసయ్యని ఎరుగని కుటుంబములో పుట్టి పెరిగారు. కాని నాన్నగారికన్న అమ్మ బాగా ప్రార్థించేవారు. గ్రంథమును ప్రతిరోజు చదివేవారు. చిన్ననాటినుండే నాకు గ్రంథమును గురించి చెప్పడముతో, గ్రంథములోని కథలన్ని నేర్పించి పెంచారు.

**కాలేబు:** అప్పుడు చిన్నవయస్సులో గ్రంథమును చదువుట తెలుసుకొని ప్రభువుతో మంచి ఐక్యతలో ఉన్నారా?

**విజయ్:** లేదు కాని.... నేను ఒక నామమాత్రపు క్రైస్తవుడిగా ఉన్నాను. నాకు ప్రభువుకు ఎటువంటి సంబంధంలేదు.

ప్రభువువద్ద సమయము గడపను, కాని గ్రంథముపైన ఎనలేని ప్రేమ ఉండేది. ఆలయంలో పాస్టరు కనాను ఊరిలో వివాహము, జక్కయ్య, మోషే, అబ్రాహాము, దావీదు వీరిని గురించి గ్రంథములోనుండి బోధించునది వినునప్పుడు, గ్రంథమును చదువవలెనన్న కోరిక కలిగింది.

**కాలేబు:** సరి….. గ్రంథమును చదువుటకు కోరిక కలిగింది… చదువుటకు ప్రారంభించారా?

**విజయ్:** అవును అన్నా… నేను 3వ తరగతి చదువుచున్నప్పటినుండి గ్రంథమును చదువుటకు ప్రారంభించాను. 5వ తరగతి చదువుచున్నప్పుడు, మా అమ్మ నా కొరకు ఒక బైబిలును తీసి ఇచ్చారు. అప్పటినుండి నేను గ్రంథమును చదువుటకు ప్రారంభించాను. గ్రంథమును చదివినా నాకు ప్రభువుకు ఎటువంటి సంబంధం లేని జీవితము జీవించుచు వచ్చాను.

**కాలేబు:** సరే గ్రంథమును చదువుచున్నారు… అప్పుడు మీ జీవితము ఎక్కడికో వెళ్ళియుంటుందే…..

**విజయ్:** ఏమి చెప్పేది అన్నా…. వాగులో ఒక కాలు, వంకలో ఒక కాలు అని చెప్తారే. దానిలాగానే నా జీవితము కూడా ఉనింది. అందరు యవ్వనస్థులలాగానే పాపపు అలవాట్లు ఉండేది. ఆలయాన్నికి వెళ్ళేవాడిని, ఆరాధన చేయుటకు కన్నులు మూయమన్నప్పుడు, నేను బైబిల్ను మా అమ్మవద్ద వారికే తెలియకుండా ఉంచేసి క్రికెట్ ఆట్లాడుటకు వెళ్ళేవాడిని. ఇంకా కొన్ని పాపపు అలవాట్లు నాలో ఉండేది. ఇలా 9వ తరగతివరకు నా జీవితము గడచినది.

**కాలేబు:** సరే అయితే ఎప్పుడు యేసయ్యను గురించి తెలుసుకున్నారు?

**విజయ్:** నేను 10వ తరగతి చదువుచున్నప్పుడు, మామగారి కుమార్తెలు ఆత్మీయ అనుభవమును పొందుకొన్నవారు. టి.వి.లో క్రికెట్ చూచుటకొరకు వారి ఇంటికి వెళ్ళినప్పుడు, అక్కడ 10 మంది అక్కలు కలిసి ప్రార్థించుచున్నారు. అప్పుడు నన్ను బలవంతముగా ప్రార్థనలో కూర్చోబెట్టారు. వారు అన్యభాషలో మాట్లాడుటను, ఆత్మలో నిండి ప్రార్థించుటను చూచాను. అప్పుడు నాకు ఏమి అర్థము కాలేదు. ఒక అక్క నా తలమీద చేతులుంచి ప్రార్థించినప్పుడు, "ప్రభువు నిన్ను సేవకుడిగా మార్చుచున్నాడు, నీవు దేవుడికి కావాలని ప్రభువు చెప్పుచున్నారు" అని ప్రవచనముగా చెప్పారు. నేను



అర్ధగంటసేపుకూడ ఆలయములో కూర్చొనను, నన్ను పోయి సేవకుడిగా మారుస్తారా? మనకు ఇది సరిపడదు అని అక్కడనుండి బయటికి వచ్చేశాను. నేను ఆ స్థలమునుండి బయటికి వచ్చేసినా, వారు చెప్పిన ఆ ప్రవచన మాటలు నాలో మాట్లాడుచున్నే ఉనింది. దాని తరువాత మాటిమాటికి ఆ మాటలు నాతోకూడ మాట్లాడుతున్నట్లు ఉండును. అయినా కూడా నేను ఆ మాటలను నిరాకరిస్తూనే వచ్చాను. నేను 12 వ తరగతి పూర్చిచేశాను.

**కాలేబు:** సరి… దాని తరువాత మీ జీవితము మారినదా? మీరు చదువును కొనసాగించారా?

**విజయ్:** 12వ తరగతి ముగించి చెన్నైలో గల ఒక కళాశాలలో ITI చదువుటకు వచ్చాను. అక్కడకు వచ్చిన తరువాత నేను వచ్చే బస్సురూటుకు నేనే బస్సు "రూటు తల" నన్ను చుట్టుకొని ఎలప్పుడు 10 మంది, 15 మంది ఉండేవారు. మంచి రౌడిగా వున్నాను. ఈ రోజు రూటు డ్రైవరువద్ద విజయ్ పేరు అడగగానే అందరికి తెలియును. ఆ స్థాయికి రౌడియిజం చేస్తూ వుండేవాడిని. నువ్వు అంతా బిడ్డనారా అని నన్ను తిట్టునప్పుడు, నేను వారివద్ద, "నువ్వు నీ బిడ్డని చక్కగా పెంచు… నీ బిడ్డను నీకు పెంచడము తెలియకుండా నన్ను మార్చుటకు వచ్చావా" అని వారి వద్ద తిరగబడెదను. ఆ స్థాయికి నేను రౌడియిజం చేసేవాడిని. ఇలా మిక్కిలి దుర్మార్గమైన జీవితమును జీవించుచు వచ్చాను.

**కాలేబు:** సరే…. రూటుకు తలగా ఉన్న మీ జీవితము ఎలాగ మారింది? ఎలా యేసయ్య రూటు మార్చారు?

**విజయ్:** ITI చదువుచున్నప్పుడు, 10 రోజులు మిక్కిలి బలహీనపడి పడిన పడుకలోనేయున్నాను. అన్నము ఏది తినుటకు కుదరదు. అన్ని టెస్టులు తీసిచూసినపొపుడు అన్ని నార్మల్ అని వచ్చింది. కాని జ్వరము వదలనే లేదు. ద్రవ పదార్థములను మాత్రమే



తీసుకొనుటకు వీలయ్యేది, ఇంకా ఎటువంటి ఆహారము తినుటకు కుదరని పరిస్థితి, అలా పడుకలో ఉన్నప్పుడే, "పాస్టరు జెబకుమార్ గారి సంఘాన్నికి పో" అని ఎవరో మాట్లాడునట్లు అనిపించింది. ఆయన ఎక్కడ ఉన్నాడు అని తెలియదు. కాని ఎలాగో వెదకి కనిపెట్టి ఆలయమునకు వెళ్ళాను. అక్కడికి వెళ్ళినప్పుడు కూడా, అక్క నాతో ఏమి చెప్పారు అదే దర్శనమును ఆ పాస్టరుగారు కూడా అన్నారు. దావీదు వలె ప్రభువు నిన్ను తెలుసుకున్నారు, ప్రభువు తనయొక్క

జనులకు కాపాడునట్లు ప్రభువు నిన్ను తెలిసికొనియున్నారు అన్నవెంటనే నన్ను ఎరుగకుండానే అన్య భాషలో మాట్లాడి పరిశుద్ధాత్మలో నింపబడినాను. కాని నాలో ఇది పరిశుద్ధాత్ముడు కాదు, నీ అంతట నీవే మాట్లాడుచున్నవు అనేటువంటి ఒక శబ్దము వినబడుచున్నది. అభిషేకము పొందుకొనినది నిజమేనా అనుటలో నాకు సందేహము కలుగుటద్వారా, పాస్టరు జెబకుమార్ గారు నిన్ను దేవుడు అభిషేకించారు అనునది గ్రహించుచున్నావా? అని అడిగినవెంటనే, నేను ఏమి ఆలోచించకుండా ప్రభువు నన్ను అభిషేకించారు అన్నాను. ఆనాటినుండి పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడుటకు ప్రారంభించారు. నాకు నేర్పించుటకు ఎవరు లేరు.



**కాలేబు:** సూపర్.... పరిశుద్ధాత్ముడితో కలిసి జీవించుటకు ప్రారంభించారా? ఇప్పుడు పరిశుద్ధాత్ముడు ఎలా మిమ్ములను నడిపించుచున్నారు?

**విజయ్:** ప్రభువు ప్రతిరోజు నాతో మాట్లాడి మాట్లాడి ఎలా పరిశుద్ధముగా జీవించాలి, ఎలా ప్రభువునందు ఉండాలి అని నేర్పింఛుచు వచ్చుచున్నారు. అభిషేకము పొందుకొన్న తరువాత నేను పాపమును వదిలివేయలేదు, పాపము నన్ను వదలిపోయింది. అభిషేకము పొందుకొన్న తరువాత నా స్నేహితుల సమూహమంతా సంపుర్ణంగా మారింది. ఎలాగంటే, ఎల్లప్పుడు క్రికెట్ మైదానము అని ఉన్న నా జీవితము, అభిషేకము పొందుకొన్న తరువాత నా యొక్క కళాశాల, ఇల్లు, ఆలయం అని మారిపోయింది. ఇదికాకుండా 4 గంటల సమయము, 5 గంటల సమయము నేను ప్రభువు అన్న స్థితికి వచ్చుటకు ప్రారంభించింది. ప్రార్థనా ఆత్మను అనుగ్రహించి దేశముకొరకు తెరచిన వాకిలి వద్ద నిలిచి ప్రార్థించుటకు, ఆరధింపజేయుచున్నాడు. ప్రభువుతో దగ్గరయి దగ్గరయి పాపము నన్ను వదిలిపోయింది, ప్రభువుతో ఎక్కువ సమయము గడుపుటకు పరిశుద్ధాత్ముడు బలమునుగ్రహించారు.

**కాలేబు:** ఒకే.... ప్రభువుకు మీకు గల సంబంధములో ఎదుగుటకు ప్రారంభించిన మీరు, ప్రభువు కొరకు ఏమి చేశారు?

**విజయ్:** ప్రార్థన, గ్రంథ పఠనము అని ప్రభువులో ఎదిగిననూ సువార్తను ప్రకటించాలన్న కోరిక నాలో అధికముగా ఉన్నది. కాని ఎలా చేయడం అనేది తెలియలేదు. ప్రభువు వద్ద ప్రార్థించినప్పుడు ప్రభువు, “నా కొరకు సేవ చేయుటకు ముందుగా, నాకు సేవ చేయి” అని అన్నారు. ఇది నాకు అర్థంకాలేదు. ప్రభువా నాకు అర్థం కాలేదు అన్నప్పుడు నా కొరకు పరిచర్య అంటే, యేసే రక్షకుడు, యేసు నిన్ను ప్రేమించుచున్నాడు అని చెప్పి అబద్ధ పరిచర్య చేయుట. ఆయన యొక్క సన్నిధిలో వేచియుండి, ఆయనతో సమయము గడిపి, ఆయన మాటకు లోబడి ప్రార్థించుట ఆయనకు పరిచర్య చేయుట అని నాకు విడమరచి చెప్పారు. ఇలా 7సంవత్సరాలు నా ఆత్మీయ జీవితము పోవుచుండెను. దాని తరువాతనే నాకు సువార్త ప్రకటించుటకు అవకాశం లభించింది. Chennai Igniters ద్వారా ప్రతివారము చెన్నై మెరీనా బీచ్లో వెళ్ళి కరపత్రము పరిచర్య చేయుటకు ప్రారంభించాను. ఇప్పుడు ప్రతివారము కరపత్ర పరిచర్య చేయుచు వచ్చుచున్నాను. అది మాత్రమే కాదు Chennai Igniters Fellowshipలో వెళ్ళి ఇంకా అధికముగా ప్రార్థనా జీవితములో ఎదుగుటకు, ప్రార్థనను నడుపుటకును దేవుడు కృపను అనుగ్రహించుచున్నాడు.

**కాలేబు:** Ok విజయ్, ఇంతవరకు మీ యొక్క జీవితములో జరిగిన ప్రతి ఒక్క విషయము మాతో పంచుకొన్నారు.... యవ్వనస్థుల ప్రపంచం చదువరుల అయినటువంటి యవ్వనస్థులకు ఏమి చెప్పబోవుచున్నారు?

**విజయ్:** World is very Busy! ప్రపంచం అతివేగంతా ప్రయాణిస్తున్న ఈ కాలంలో మన సమయమును వృద్ధా చేయకుండా, లోక కార్యములకు ఖర్చుచేయకుండా, ప్రభువు యొక్క ప్రసన్నతలో వేచియుండవలెను. దేవుని సమూహమునకు వెళ్ళిన వెంటనే ప్రభువు మాట్లాడరు, అందుకొరకు చాలా రోజులు, చాలా గంటల సమయములు ఆయనయొక్క ప్రసన్నతలో వేచియుండునప్పుడు మాత్రమే దేవుడు మనతో మాట్లాడును. కాబట్టి దేవుని ప్రసన్నతలో వేచియుండి ప్రభువుయొక్క మాటనుబట్టి కార్యాచరణ చేయునప్పుడు పరిశుద్ధాత్ముడు ప్రతిరోజు నడిపించి తీసుకెళ్ళును.



**ప్రియమైన యవ్వనస్థులారా! జన్మించిన 2వ రోజు మరణించిన చిన్నారికి, జీవమునిచ్చి, యవ్వన ప్రాయములో లోకమునకు, స్నేహితులకు వెనుక పోయినటువంటి వాట్సన్ విజయ్ అన్నటువంటి యవ్వనస్థుడు, “నీవు నాకు కావాలి” అని ఆహ్వానించి అభిషేకించి ఉపయోగించనవుతుందంటే, ఈ రోజు ఎటువంటి పరిస్థితులలో మీరున్నను మీ యొక్క పాపములను కడిగి, పరిశుద్ధ పరచి మిమ్ములను ఉపయోగించుటకు యేసయ్య వల్ల అవుతుంది. కాని మీరు యేసయ్యకు మిమ్ములను సంపూర్ణముగా అప్పగించుకొన్నప్పుడు మాత్రమే మిమ్ములను ఆయనయొక్క చిత్తముచొప్పున మార్చి ఉపయోగించనవుతుంది!**



# మాసిదోనియ

ప్రియమైన యవ్వనస్థులారా! లేఖనాల దేశములు అన్న శీర్షికలో ప్రతినెల లేఖనములో సూచించిన కొన్ని దేశములను దానిలో ప్రత్యేక కలిగిన పట్టణములను గురించి కొన్ని ఆసక్తికరమైన సమాచారాన్ని మీరు చదివి తెలిసికొనియుండెదరు! తదుపరి ఈ నెల మనము చూడబోయే దేశము పేరు “మాసిదోనియ”



## పరిచయం:

- మాసిదోనియా ప్రారంభములో గ్రీకు దేశపు ఉత్తరభాగముగాను
- తరువాత, గొప్ప అలెగ్జాండరు కలములో బలముగల రాజ్యమయ్యింది (క్రీ.పూ.356-323).
- లేఖనములో, పాత నిబంధన గ్రంథములో ఈ పేరు వ్రాయబడకపోవుటవల్ల దానియేలు 8:5-8 పొందుపరచబడిన తెల్ల పొట్టేలు ఈ దేశపు రాజుగా ఎంచబడుతుంది.
- క్రొత్త నిబంధనలో, మాసిదోనియా దేశము రోమీయుల ప్రభుత్వమునకు చెందినది.
- అందులోగల పట్టణములు – ఫిలిప్పీ, థెస్సలోనికయా, హెబ్రీయ అనువారు.

## ఆసక్తికరమైన అంశములు:

- మాసిదోనియా అన్న పేరుకు “ఎత్తైనవాడు” లేదా “మెట్టనివాసి” అన్న గ్రీకు భాషా పదమునుండి వచ్చినది. ఇక్కడున్న ప్రజల ఎత్తును బట్టి ఈ విధంగా పేరుపెట్టినట్లు ఎంచబడుతుంది.
- మాసిదోనియా యొక్క సగటు జనాభా సంఖ్య సుమారు 20 లక్షల 83 వేల మంది. ఇందులో 55% క్రైస్తవులే!
- వీరియొక్క జాతీయ జంతువు “సింహము”. 328 రకాలైనటువంటి పక్షులను కలిగిన దేశము మాసిదోనియా.
- పైగా ప్రపంచములోనే చిన్న విస్తారము కలిగిన దేశములలో మాసిదోనియా ఎక్కువగాకొండలను దేశముగా ఎంచబడుతుంది.
- మన అందరికి బాగా తెలిసిన మదర్ థెరీసా మాసిదోనియా దేశమునకు చెందినవారు.

## పౌలును, మాసిదోనియా:

>> అపోస్తలుడైన పౌలు, అన్యజనులకు సువార్తను ప్రకటించినవారూ అనునది మీరు ఎరిగినదే!

>> పౌలు మాసిదోనియా దేశపు ప్రాంతాలలో ఒకదానికి ముఖ్యమైన ఫిలిప్పీ పట్టణమునకు పోయి ప్రసంగించెను. (అపోస్తలులు 16:12).

>> మాసిదోనియా సంఘస్థులు యెరూషలేము క్రైస్తవులకు సంతోషముగా, విరాళముగా ఇచ్చినదానిని గురించి పొగడి మాట్లాడుచున్నాడు. (2 కొరింథీ 8:1-6).



**ప్రియమైన యవ్వనస్థులారా! ఆనాడు పౌలుయొక్క సువార్తవల్ల ప్రజాదరణ పొందింది మాసిదోనియా. ఈ రోజు మీరు చెప్పే సువార్తవలన మీరు నివసించే పట్టణము కూడా ప్రజాదరణ పొందవచ్చునే! సువార్తను ప్రకటించండి, అది మనమీద ఉంచిన బాధ్యత!**




# ఎవరి లోబడాలి?

నేను యేసయ్యను ఎరుగని కుటుంబములో పుట్టి రక్షింపబడ్డాను. ఇప్పుడు నాకు వయస్సు 30 సంవత్సరాలు అవుతున్నది. నా కన్నవారు కూడా రక్షింపబడి ఆత్మీయ సంఘమునకు వెళ్ళుచున్నాము. కాని నా వివాహవిషయములో మాత్రము నా కులములోమాత్రము అమ్మాయిని తీసుకొనాలి అని చెప్పి, వచ్చేటువంటి అన్ని ఆడపెళ్ళివారిని వద్దు అని చెప్పి పంపించేస్తున్నారు. నేను ఒక యవ్వనస్థుల కూడికలో వరకట్నము తీసుకోను, కులము చూడను అని అప్పగింఛుకున్నాను", కాని నా పెద్దవారి పట్టుదలవల్ల నా వివాహము అడ్డుపడుతున్నది, వేరే కులములో వివాహము చేయుట తప్పా? లేదా కులము చూడను అని నేను తీసుకున్న నిర్ణయము తప్పా? నాకు అర్థము కావడములేదు. యేసయ్యకు లోబడాలా? లేదా మా తండ్రిగారికి లోబడాలా? – జెబస్, ధర్మపురి.

ప్రియమైన తమ్ముడు జెబస్! మీ యొక్క ఉత్తరము ద్వారా మీయొక్క చింతించే హృదయము, మానసిక వ్యధ బాగ అర్థమవుతుంది. తప్పుడు నిర్ణయం తీసుకుంటే కొంతమంది నిర్ణయం తడబాటుకావచ్చు. కాని ఒక చక్కని తీర్మానము తీసుకున్న నాకు ఎందుకు ఇటువంటి ఒక సమస్య, అడ్డంకులు రావాలి అని మీ యొక్క అంతరంగములోని తలంపు తెలుస్తుంది.

జెబస్! ఈ రోజు క్రైస్తవులు అని చెప్పుకునే అనేకులు, వారికే తెలియకుండా ఒక బానిసత్వములో ఉన్నారు. అది డబ్బు ఆశ అనబడేటువంటి బానిసత్వము, తమ కులమును గురించినటువంటి గొప్పతలంపు కలిగియుండు బానిసత్వము అని ఇటువంటి పలు రకాలు కలవు.

తాము ఒక బానిసత్వములో ఉన్నాము అన్న తలంపే లెకుండా, తమ నిర్ణయంలో ధృఢముగా ఉండుట వారియొక్క తెలియనితనము. ముందు రోజులలో ఒక సామాజిక వర్గాన్నికి చెందినవారు వారిలోనే వివాహము చేసుకొనెదరు. కారణం ఒక ఇంటిలోని అలవాట్లు, కట్టుబాట్లు, సాంప్రదాయం, నడుచుకొనుట ఒకలాగే ఉంటే అది అవసరములేని సమస్యలు అడ్డగిస్తుంది అని తలంచి అలా చేశారు.

ఇంకా వేరువేరు సమాజమువారు వివాహము చేయునప్పుడు, చాలా మార్పులను చూడవచ్చును. వారి యొక్క మాటలు పద్ధతులు వ్యత్యాసాలను మనము చూడవచ్చును అలవాట్లు, ఆచారాలు వ్యత్యాసముగా ఉండవచ్చును, ముఖ్యముగా ఆహారపు విధానము, తినే విధానము, ఇంక పండుగ రోజులు జరుపుకునే విధానం అని ఇలా చాలా వ్యాత్యాసాలు కలవు. కాబట్టి క్రొత్త జీవితమును ప్రారంబించు దంపతులకు మధ్యలో కొన్ని దూరములు, మనస్పర్థలు, గొడవలు, చిక్కులు గల పరిస్థితులు కలుగుతున్నందువల్ల ఒకే సామాజికవర్గమును లేద ఒకే కులమునకు చెందిన వారు వివాహము చేసుకొనుచున్నారు.

కాని కాలక్రమేణా, ఈ కులము అనేది వివాహములో ముఖ్యమైన ఘట్టముగా మారినది. యూదుడనికాదు, గ్రీకువాడనికాదు. అని లేఖనము చెప్పుచున్నది. దేవుడు ఈ కులము అనునది అంగీకరించుట లేదు. కాని క్రైస్తవులైనటువంటి అనేకులు ఈ తప్పుడు అలవాటును పట్టుకొని యుండుట వేదనతో కూడినది. ఇంక ఈ విషమును తమ పిల్లలపైన రుద్దడము ఇంకా వేదనకరమైనది.

ఈ సందర్భములో జెబస్, మీరు తీసుకునే నిర్ణయమే మిక్కిలి ముఖ్యమైనది. మీ యొక్క వివాహముకొరకు, మీ యొక్క మ్రొక్కుబడిని తీర్చుటకు.



## తండ్రి మాటకు లోబడునప్పుడు ఏమి జరుగును?

1. తండ్రిమాటకు లోబడ్డారు అన్న సంతోషము కలుగవచ్చును.
2. వివాహము వెంటనే జరుగవచ్చును.
3. మీ తండ్రియొక్క సామూహిక బాధ్యతను, మీరు కూడా అంగీకరించారు అని అందరూ మాట్లాడవచ్చును.
4. కాని దేవుని యొక్క సమూహములో మీరు తీసుకున్న నిర్ణయమును, మ్రొక్కుబడిని నెరవేర్చలేకపోయామే అన్న ఆత్మన్యూనతా భావం మిమ్ములను బాదించవచ్చును.
5. వివాహం జరుగుటకు మీరు ప్రేమించిన యేసును పేతురువలె త్రోసివేసావే అన్న భావము అంతరంగము చెప్పవచ్చును.

## ఒక వేళ తండ్రి మాటకు లోబడనొల్లక పోయినట్లయితే ఏమి జరుగుతుంది?

1. మీ కుటుంబములో మీ యొక్క స్థిరమైన తీర్మానముద్వారా వరుసగా సమస్యలు, సమాధనలేమి కలుగవచ్చును.
2. కన్నవారిని గౌరవించనివాడు, లోబడనొల్లని వాడు అని గ్రంథానుసారముగా మిమ్ములను వేలెత్తిచూప్పవచ్చును.
3. తన కులముమీద గల వైరాక్యమువలన తండ్రికొడుకుల మధ్యగల సంబంధాలలో వేరుపడే అవకాశములు కలవు.
4. ఒకవేళ మీ తండ్రికి గర్వముగా చెప్పుటద్వారా, ఈ కులము చూస్తేనే ఆలస్యం అని గ్రహించి, ఒక వేళ ఈ తండ్రి మనస్సు మారవచ్చును. మీ తండ్రిగారే మీ వివాహమును జరిపించవచ్చును.
5. ఒకవేళ మీరు ప్రార్థించినట్లుగా, కులము చూడకుండా వివాహము చేసినట్లయితే, మా తండ్రిగారు వివాహమునకు రాకుండపోవచ్చును.
6. నా తండ్రిగారిని తృప్తిపరచుటకన్నా, యేసును సంతోషపెట్టాను అన్న తలంపు మీకు కలుగవచ్చును.




ప్రభువు దృష్టిలో గొప్ప కులము, తక్కువ కులము అని లేదు. దేవుడు ద్వేషించే దానిని మనము ప్రేమించుట, వెంబడించుట తప్పు అనునది గ్రహించినట్లయితే మాత్రమే, ఈ లోకములో ఇటువంటి అపరిశుద్ధమైన పాపక్రియలు నశించును.

**వివాహమును గురించి లేఖము చెప్పు ముఖ్యమైన మూడు విషయములు,**

1. 2 కొరింథీయులకు 6:14 - మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు?

2. 1 పేతురు 3:4 – సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంగారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది.

3. సామెతలు 31:30 – అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును.

**కాబట్టి జెబస్ లేఖనముల వెలుగులో ప్రార్థించి అమలుచేయండి. నిర్ణయం తీసుకొనుటకు సహాయం చేసినవాడు, నిర్ణయములో స్థిరముగా నిలుచుటకు సహాయం చేయును.**

# ప్రభువును ఆనుకో!



నమ్మకములేని లోకములో ప్రతిరోజు మనలను చుట్టి పోరాటములు, ఆర్థిక సమస్యలు అని చాలా రకాలైన ఇక్కటైన పరిస్థితులు మనలను చుట్టుకునే యున్నది, వీటన్నింటికి తప్పించుకొని పోవుటకు ప్రభువును ఆనుకొని యుండుట ఒకటే మార్గము. ఒక వేళ మీరు ప్రస్తుతము పాఠశాల చదువును ముగించి, తరువాత ఏ కళాశాలలో చేరుదాం అని ఆలోచించుచుం డవచ్చును, లెదా కళాశాల చదువును ముగించి ఉద్యోగముకొరకు, పై చదువులకొరకో వేచియుండవచ్చును. మీరు ఎటువంటి పరిస్థితులలో నుండినను సరే యేసయ్య పై ఆనుకొనియుండండి, మీరు విజయము పొందుదురు!







మీకు మంచి తలాంతులు, చదువు, జ్ఞానము, ధన బలము, మనిషియొక్క ఆస్థి ఎంతైన ఉండవచ్చును. కాని వీటన్నింటిని నమ్ముకొని యుండుట వలన జయము పొందుకొనలేరు. వీటన్నింటిని మీకు అనుగ్రహిచిన దేవుడిని ముందుగా ఆనుకొని జీవించుటకు అలవరచుకొంటే విజయము పొందుకొందురు. యెహెజ్కేలు తన యొక్క 25వ వయస్సులో ఇశ్రాయేలు రాజాయెను. “తన పితరుడైన దావీదు చేసినట్లు అతడు యెహోవా దృష్టికి పూర్ణముగా నీతిననుసరించెను” 2 రాజులు 18:3. హిజ్కియాకు వ్యతిరేకముగా అష్షూరురాజైన సన్హెరీబు తన సైన్యముతో వచ్చి, దేవుడిని దూషించి, ప్రజలను భయపెట్టినప్పుడు, హిజ్కియా తన యొద్దనున్న సైన్యబలమును ఐశ్వర్యమును, ఆయన సంస్థానములోని అధిపతుల సలహాలను వినకుండా మొదటగా దేవుని ఆలయమునకు వెళ్ళి “యెహోవా మా దేవా; లోకమందున్న సమస్త జనులు నీవే నిజముగా అద్వితీయ దేవుడవైన యెహోవావని తెలిసికొనునట్లుగా అతనిచేతిలో నుండి మమ్మును రక్షించుము.” (2 రాజులు 19:19).

హిజ్కియా తనకు కలిగిన అంతటిని ఆనుకొని యుండక, ప్రభువును ఆనుకొనియుండుటవలన పెద్ద యుద్ధమునుండి ప్రభువు తనకు తోడుగా నిలబడి యుద్ధము చేశారు. హిజ్కియా తనకు అటుపోట్లు కలిగిన సమయములో, “అతడు యెహోవాతో హత్తుకొని, ఆయనను వెంబడించుటలో వెనుక తీయక ఆయన మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని



గైకొనుచుండెను. కావున యెహోవా అతనికి తోడుగ ఉండెను; తాను వెళ్లిన చోట నెల్ల అతడు జయము పొందెను…… (2 రాజులు 18:6,7) మీ యొక్క అన్ని ఇక్కట్టైన పరిస్థితులలోను మీరు ప్రభువైన యేసును ఆనుకొనియుండునప్పుడు భయపడనవసరములేదు, కలతచెందనవసరములేదు, మీ యొక్క భవిష్యత్తులో చదువు, ఉద్యోగము, వివాహము అని అన్నింటిలో ఆయన మాతోకూడ ఉండి మీ పనులు అన్నింటిని అనుకూలముగా చేయును.

సాదారణంగా వీటన్నింటిని చాలా మంది తమ యొక్క బలమును నమ్మి జీవించనవుతుంది. అన్న తప్పుడు నమ్మకముతో జీవించుచున్నారు. కాని అటువంటి నమ్మకములో జీవించు మనుష్యులు ప్రభువును వదలి దూరముగా వెళ్ళిపోయియున్నారు. అనునది మీరు స్పష్టముగా అర్థము చేసుకొనవలెను. “యెహోవా ఈలాగు సెలవిచ్చున్నాడు. ‘ నరులను ఆశ్రయించి శరీరులను తనకాధారముగా చేసికొనుచు తన హృదయమును యెహోవామీదనుండి తొలగించుకొనువాడు శాపగ్రస్తుడు”. (యిర్మీయా 17:5). ప్రభువును ఆనుకొనుయుండకుండా ఆయనను వదలి దురముగా ఉండువారు శపింపబడినవారు అని లేఖనము చెప్పుచున్నది. మనిషిని నమ్ముకొనుట కన్నా ప్రభువుపైన నమ్మకముంచుకొను మనుషుడు అదృష్టవంతుడు, మీ నమ్మకము ఎవరిమీఉన్నది అని

ఆలోచించి చూడండి? ప్రభువును ఆనుకొని యున్న హిజ్కియా రాజు వలె అతనికి ముందు, తరువాత ఎవరును ఉండినది లేదు. హిజ్కియా వలె మీరు ప్రభువును ఆనుకొని యుండినట్లయితే మీ యొక్క కార్యములు అన్నింటిలోను జయము పొందుకొందురు.

పాపమునిండిన ఈ ప్రపంచములో మీ యొక్క, స్వంత బలముతో మీరు పరిశుద్ధముగా జీవించలేరు. లోకములో ఉండు అపరిశుద్ధములు, వ్యభిచారము, వేశ్యతనము, కామవికారము, ఇచ్చలు, సాతానుయొక్క వలలకు మీరు తప్పించుకొని కాపాడబడవలేనంటె, ప్రభువునే ఆనుకొని మెలగవలెను. యోసేపు జీవితములో ప్రతిరోజు పాపము ఆయనను దగ్గరవుతూనే ఉండినది. కాని అతను ప్రభువును వదలి దూరమవలేదు. ప్రభువు ఆయనతో ఉండినందువల్ల అతను పాపమును వదలి దూరముగా పరిగెత్తాడు. ఐగుప్తు దేశమునకు బానిసగ వెళ్ళిన యోసేపు ప్రభువును ఆనుకొని యుండుటవలన, ఆ దేశములో కనపడిన అసహ్యామైనవి, పాపస్వభావములు, విగ్రహ ఆరాధనలు, వేశ్యతనము, మనుష్యులయొక్క ఇచ్చలు. వీటన్నింటికి దూరముగా తనను కాపాడుకొనగలిగాడు. అదిమాత్రమేగాక అతనిమిద దేవుడు ఉంచుకొని యున్న ధర్శనమును నెరవేర్చి, ఆ దేశము సంపూర్ణముగా ఆశీర్వాదముగా నుండెను.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా! చదువు, పట్టభద్రలగుట సామర్థ్యము అభివృధిచేసుకొనుట మనకు ఖచ్చితంగా అవసరము. కాని ఏ రోజు కూడా మన స్వంత బలమును, జ్ఞానము ఉపయోగపడదు అనునది మనము స్పష్టముగా అర్థము చేసుకొనవలెను. సవాళ్ళు, పోరాటాలు, అశుద్ధములు, నిండిన ఈ లోకములో మీరు పరిశుద్ధము విజయము కలిగిన జీవితము జీవించవలేనంటె యోసేపు మరియు యెహేజ్కేలు వలె మీ యొక్క పరిస్థితులలోను ప్రభువును ఆనుకొని యుండినట్లయితే చాలును, “యెహోవా నీకు ఆధారమగును నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును”. (సామెతలు 3:26).



# దేవుడిని ఆనుకొని యుండినట్లయితే, దేవుడికలుసుకొనెదరు!



"యెహోవావలననే నాకు సహాయము కలుగును ఆయన భూమ్యాకాశములను సృజించినవాడు" (కీర్తనలు 121:2)

మీ యొక్క జీవితములో ఏదో ఒక విషయములో 'ఎక్కడనుండి నాకు సహాయము కలుగును? ఎక్కడనుండి నాకు ఆదరణ దొరుకును?" అని మీరు కలత చెందుతుండవచ్చును. "నాకు ఇంత అవసరత ఉన్నదే; ఎవరు నాకు సహాయం చేసెదరు? అని మీ హృదయములో ప్రశ్న తలెత్తియుండవచ్చును. లేదా, మీరు ఎవరివద్దనుండి సహాయము వచ్చునని ఎదురుచూచుచున్నారు, వారు సహాయము చేయలేని స్థితిలో ఉండవచ్చును. మాట ఇచ్చినవారు మరచిపోయి యుండవచ్చును. కాని, ఆకాశమును భూమిని సృష్టించిన ప్రభువువద్దనుండి సహాయం వచ్చునని ప్రభువు చెప్పుచున్నారు. ప్రభువువద్దనుండి రావలసినటువంటివాటిని ఎవరుకూడ ఆపలేరు. ఆయన ఆశ్చర్యముగా మనకు సహాయము చేయుదేవుడు.

ప్రభువు మనుషులద్వారా, కొన్ని మంచిపనులు చేయుట నిజమే. కాని మనయొక్క విశ్వాసము ప్రభువుమీద మాత్రమే ఉండాలి.



"కొండలతట్టు నా కన్ను లెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడనుండి వచ్చును?" (కీర్తనలు 121:1)

ప్రభువు మనకు సహకారమనుగ్రహించువాడు, ఆయనే మనకు అన్నింటిని చేయువాడు, ఆయనపైన మన కన్నులు ఉండవలెను. కాని అనేక సందర్భాలలో ప్రభువుపైన ఉంచబడె మన యొక్క కన్నులు మనకే తెలియకుండా మనుష్యులవైపునకు త్రిప్పబడుతుంది.

ప్రభువు నన్ను సేవకు పిలిచినప్పుడు, నా వ్యక్తిగత అవసరముగా ఉండినను, పరిచర్య అవసరతగా నుండినను, నేను మిమ్మల్నే అడుగుతాను. నాకు ఒక ఐదు పైసలు కావాలంటే కూడా నేను ఎవరివద్ద చేయి చాచి నిలబడకూడదు. మీరె నా అవసరతను తీర్చాలి, అని చెప్పి ప్రభువు వద్ద ఒక్క విజ్ఞాపనము చేసి దేవుని సేవకు నన్ను అప్పగించుకున్నాను. 'రేపటి దినమును గురించి నీవు దిగులుపడ్డవద్దు, ప్రతిరోజు నీ అవసరతలు తీర్చి, నిన్ను నడిపించెదను, నీవు భయపడవద్దు' అని ప్రభువు నాకు వాగ్దానము చేశారు. ఆ వాగ్దానమును మాత్రమే నమ్మి సేవకు నన్ను అప్పగించుకొని సేవకు వచ్చాను.

1978వ సంవత్సరము పరిచర్య ప్రారంభించబడి, 1980వ సంవత్సరములో 'యేసు విడిపించుచున్నాడు' పత్రికా పరిచర్య ప్రారంభించబడింది. ఒకరోజు ప్రభువు నేను అందించే విషయాన్ని పత్రికా ద్వారా ప్రజలకు అందజేయి, దాని ద్వార అనేక మంది ప్రజలను రక్షించుదును అని నాకు వాగ్దానము చేశారు.

పత్రిక విడుదలచేయునప్పుడు (Page No.13) చందా అడుగకూడదు, అడిగే ప్రతిఒక్కరికి ఉచితముగా పంపవలెను, ఎవరెవరి హృదయములను నేను రేపెదనో వారు కానుకను పంపి పరిచర్యను ఆదుకొంటారు అని ప్రభువు అన్నారు. నేను ఆయన మాటకు లోబడి ప్రారంభించాను.

మొదటి నెల 300 పత్రికలతో ప్రారంభించబడి, వెయ్యికి పెరుగుటకు ప్రారంభించబడింది. కొన్ని నెలల తరువాత ఒక రోజులో ప్రింటింగ్ ప్రెస్లో గల సహోదరుడు పత్రికను ప్రింటింగ్ చేసిన డబ్బును అడిగి మా ఇంటికి వచ్చారు. ఆయనకు ఇచ్చుటకు నా వద్ద డబ్బులు లేవు. కాబట్టి నేనే త్వరలో తీసుకొనివచ్చి ఇస్తానని చెప్పి ఆయనను పంపించాను. ప్రతిరోజు 11 గంటలకు పైగా postman ఉత్తరాలు, Money Orderలు తీసుకొని వచ్చేవారు. అందులో వచ్చే డబ్బును అతనికి ఇచ్చివేయవచ్చును అని తలంచి వేచియున్నాను. ఆ రోజు చాలా ఉత్తరాలు వచ్చింది కాని money orderలు రాలేదు. Postmanనూ ఆయన తీసుకొని వచ్చె money orderను నమ్ముకొని యున్న నాకు చాలా పెద్ద ఏమార్పు వేచియునింది. ఈ డబ్బును ఎలా ఇచ్చేది అన్న చింతలో నా గదికి వెళ్ళి మోకరిల్లి ప్రభువును చూచి ప్రార్థించాను. అప్పుడు ప్రభువు 'నువ్వు నామీద నమ్మకముంచుకొనుచున్నావా? కానుకలు పంపించే మనుష్యుల మీద నీ నమ్మకమును ఉంచుకొనియున్నావా? అని మాట్లాడుటకు ప్రారంభించారు. నా కన్నులు నాకు తెలియకుండానే దేవుడిని వదలి దూరమై, సహాయం చేసే మనుష్యుల మీద పోయింది. అని అప్పుడే నాకు తెలిసింది. దేవుడిని వదలి మనయొక్క విశ్వాసచూపులు దూరమవుట మనకు తప్పుగా తెలియదు. కాని లోతుగా చూసినప్పుడు అందులో గల తప్పు తెలుస్తుంది.

నా తప్పును తెలుసుకొని! నా తప్పును క్షమించండి' అని కన్నీరు విడిచి ఏడ్చాను. నా నమ్మకము మీరే, మీరే అని. 'నీ అవసరతలు తీరుస్తాను' అని వాగ్దానము చేసారు. నా కన్నులు ఆకాశమును, భూమిని సృష్టించిన ప్రభువును మాత్రమే చూడవలెను. కాని దానిని వదిలి వేసి, నా డబ్బులు పంపించే, సహాయం చేసే మనుష్యుల మీద చూపులు వెళ్లింది. ఆ తప్పుకు నన్ను క్షమించండి అని కన్నీటితో నా తప్పును ఒప్పుకొని నేను ప్రార్థన చేశాను. ప్రార్థన చేసి ముగించిన వెంటనే, ఒక సహోదరుడు మా ఇంటికి వచ్చి ఈ కానుకను మీకు ఇవ్వమని ప్రభువు నాతో అన్నారు. కాబట్టి ఈ కానుకను ఇచ్చి వెళదాము అని వచ్చాను అన్నారు. నేను ఆ కానుకను చూసినప్పుడు ఆ డబ్బు ఆ కవరులో ఉనింది. నా కన్నులలో ఆనందబాష్పాలు రాలింది. అప్పుడే ప్రభువు అన్నారు, నేనే నీ అవసరతలు తీర్చే దేవుడిని. నా వద్దనుండి నీకు సహాయం వచ్చును. కాని నీ కన్నులు ఎల్లప్పుడు నా మీద ఉండాలి. నీ విశ్వాసము నా మీద ఉండాలి అనునది ప్రభువు నేర్పించారు. అప్పటినుండి ఈనాటి వరకు నా యొక్క అన్ని అవసరతలకు ప్రభువు యొక్క సమూహములో ఆయనను మాత్రమే నిదానించి చూస్తాను.

ఏలీయా కెరీతు వాగుదగ్గర నివసించియున్నప్పుడు, దేవుడు కాకోలములను పంపి ఏలీయాను పోషించెను. కాకోలములు ఉదయము, సాయంత్రము వచ్చి ఆయనకు తప్పకుండా రొట్టె, మాంసమును తెచ్చి ఇచ్చుచుండెను. మొదట కాకోలము ద్వారా ఆశ్చర్యముగా పోషించిన దేవుడు మీద ఆయనకు లెక్కలేనంత నమ్మకమును విశ్వాసము ఉండియుండవచ్చును. కొన్ని రోజులు గడిచేకొద్ది ఇది అలవాటైన తరువాత ఉదయము సాయంత్రము ఈ సమయమున నిశ్చయముగా కాకోలము ఆహారము తీసుకొని వస్తుంది అని కాకోలములను ఎదురు చూసియుండవచ్చును. ఏలీయా, ప్రభువు ఇస్తారు అని పైన చూడవలసిన ఏలీయా, ఇప్పుడుకాకోలము వస్తుంది అన్న దిక్కు వైపుగా చూచుటకు ప్రారంభించి యుండవచ్చును. కాబట్టి ప్రభువు కాకోలములను ద్వారా పోషించుట ఆపివేసి ఏలీయాను సారెపతుకు వెళ్లమన్నారు. అక్కడ ఒక విదవరాలిని ద్వారా పోషించులాగున వాగ్దానము చేసారు. దేవుడు మనకు సహాయము చేయుటకు ఎవరినైనను, ఉపయోగించును. కాకోలములు లెని యెడల విధవరాలిని ఉపయోగించుటకు ఆయనవల్ల అవుతుంది. కాని మనయొక్క కన్నులు ప్రభువు మీద మాత్రమే ఉండవలెను.

**ప్రియమైన ఏలీయాలారా! ఈ రోజు నీ నమ్మకము ఎవరిపైన? నీ పిల్లలపైననా? నీ బంధువులమీదనా? మీ స్నేహితులమీదనా? ఎవరో ఒకరు ఇస్తాను అన్నారే ఆయన మీదనా? మీరు మీ కన్నులను ప్రభువు మీద ఉంచునప్పుడు. ఆయన ఎవరిద్వారానైన మీ అవసరతను తీర్చును, ఆయనను ఆనుకొనియుండుడి.**



# రేపు మనదే




పట్టువదలకుండా కఠినముగా శ్రమపడుచున్న యవ్వనసాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు. విజయపథములో నడుచుటకు ఆశపడుచున్నారు? మొదటగా, మీ కొరకైన ఒక క్రొత్త బాటను ఏర్పరచండి. రెండవదిగా, ఆ క్రొత్త బాటను, దాటుటకు వీలుకాకుండా ఉండే రాళ్ళను, ముళ్ళులను, ఓటములను, ఏమార్పులను సోమరితనములు మ్రొక్కుబడులు, ఆ బాటను వదలి మొత్తంగా దూరంచేయండి, ఇప్పుడు సంతోషముగా విజయముతో నడవవచ్చును. మీరు విజయపథమును అమర్చుకొనుటకు ఒక సాధకుని విజయ బాటను మీ కొరకు....

ఒక చిన్న వ్యవసాయ కుటుంబములో జన్మించినవారు శ్రీధర్ వెంబు. తన యొక్క పాఠశాల చదువును ప్రభుత్వ సహాయంతో, కళాశాల చదువును చెన్నైలఓ చదివారు. ఈయన కాలిఫోర్నియా యొక్క సాన్డియాకోవిలో గల క్వాల్ కమ్ సంస్థతో కలిసి రెండు సంవత్సరాలు పనిచేశారు. దాని తరువాత తన స్వంత దేశములో వ్యాపారమును ప్రారంభించుటకు ఆశపడ్డారు. ఇతని ఆశలో బాగంగా చెన్నైలోగల startup సంస్థను ఒక కలతో తన సహోదరులతో ప్రారంభించారు.

క్రొత్త కార్యాలయములో ప్రారంభించిన "వెంబు సాఫ్ట్వేర్" మంచి అభివృద్ధిని సాదించింది. ఇందువల్ల వెంబు వినియోగదారులను తప్పకుండా సాఫ్ట్వేర్ సేవలను ముఖ్యత్వము ఇచ్చుటకు ప్రారంభించారు. ఇందువల్ల అధికమొత్తం వినియోగదారులను అతి త్వరలో సంపాదించారు.

2000వ సంవత్సరములోనే ఈ సంస్థ బిలియన్ డాలర్లలో వర్తకము చేయునంతగ ఎదిగింది. సాఫ్ట్వేర్ సేవలు అందించే సంస్థలు కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటున్నాయి. ఈ సందర్భములో శ్రీధర్ వెంబుయొక్క సంస్థ కఠినంగా శ్రమించి వినియోగదారులను ఎక్కువగా ఆకర్షించుటకు ప్రారంభించింది. 2009వ సంవత్సరము ZOHO Corporation అని పేరు మార్చబడింది. గ్రామాలలోని విద్యార్థులకు వృత్తివిద్యా సాఫ్ట్వేర్ కంప్యూటర్ విద్యను అందించుటకు 2004వ సంవత్సరములో ZOHO School ను స్థాపించాడు.

ఇతనియొక్క ZOHO సాఫ్ట్వేర్ సంస్థలో పనిచేయువారిలో 15 మొదలుకొని 20% మంది కళాశాలలో విద్యపూర్తిచేయని వారు, పాఠశాల విద్యార్థులకు వారికి మంచి తర్ఫీదునిచ్చి ZoHo సంస్థ విద్యార్థులను హెచ్చించియున్నది.

2020లో ఉచిత ప్రారంభ విద్యను కేంద్రంగా చేసుకొని "గ్రామాలలో పాఠశాల ప్రారంభమునకు" తోడ్పడ్డారు. ఇప్పుడు ZOHO సంస్థ బిలియన్ డాలర్ల ఆదాయం పొందుతుంది విజయవంతమైన సంస్థగా నడుస్తున్నది. ప్రపంచం మొత్తం సుమారు 10,000 మందికి పైగా ZOHO సంస్థలో పనిచేయుచున్నారు. శ్రీధర్ వెంబు అంతర్జాతీయ స్థాయిలో 59వ అతిపెద్ద భారతీయ ధనవంతుడు. భారతీయ ప్రభుత్వము మిక్కిలి గొప్పదయిన పద్మశ్రీ ఇతనికి అందించారు.




దీనిని చదువుచున్న యవ్వనస్థులారా! ఒక చిన్న సంస్థగా ప్రారంభించబడి ఈనాడు అనేకమంది విద్యార్థులకు ఉద్యోగవకాశము కల్పించే సంస్థగా ZOHO సంస్థ వర్ధిల్లుచున్నది. ఇందుకు కారణము శ్రీధర్ యొక్క పట్టువదలని ప్రయత్నము, అలుపెరుగని శ్రమ. ఇవి రెండు శ్రీధర్కి ఒక క్రొత్త బాటగా ఏర్పరచి అందులో విజయంతో అడుగులు వేయించింది. మీరు కుడా ప్రయత్నిస్తే మార్గమును ఏర్పరచవచ్చును. దానిపైన అడుగులు వేయనవతుంది. విజయ మార్గమును ఏర్పరచుటకు సిద్ధముగా ఉన్నారా? ఇదో మీ కొరకు అవకాశము!!!!

## ఆలోచనలో గొప్పవారు

# గిద్యోను

గ్రంథములో ఇశ్రాయేలు ప్రజలకు వ్యతిరేకముగా యుద్ధములు పోరాటములు వచ్చినప్పుడు. వారికొరకు ప్రభువు అందించిన యుక్తులను గురించి ఈ "ఆలోచనలో గొప్పవారు" అన్న బాగములో మనము చదువుతూ వస్తున్నాము. ఆ వరుసలో ఈ నెల మనము చూడబోయే బాగము మిడతలవలె లెక్కలేనంత యుద్ధవీరులు ఉన్నప్పుడు; వారికి ఒంటెలు మాత్రము సముద్రము ఇసుకవలె చలా ఉన్నప్పుడు: సరిపడినంత ఆయుధములులేకుండా, సరిపడినంత యుద్ధవీరులు లెకుండా, 300 మంది ద్వారా మాత్రమే అతి పెద్ద సైన్యమును జయించిన ఇశ్రాయేలీయుల చరిత్ర మీకు తెలియునా? అవును! ఒక మనుష్యుడు ప్రభువును ఆనుకొని, ఆయన సలహాలకు లోబడి పనులను జరిపించునప్పుడు జయము నిశ్చయము!



### గిద్యోను 300 మంది!

ఇశ్రాయేలీయులకు వ్యతిరేకంగా మిద్యానీయులు, తూర్పుననుండువారును, అమలేకీయులు పెద్ద సైన్యముగా అతివిస్తారముగా దండుదిగారు. ఈ పరిస్థితిలో ఆలోచనలో గొప్పవారైన మన ప్రభువు, యుద్ధమునకు వెళ్ళుటకు ఒక అర్హతలేని సాదారణ మనిషైనటువంటి గిద్యోనుద్వారా అతిపెద్ద విడుదలను ఇశ్రాయేలీయులకు అనుగ్రహించారు.

### దీనికి ముఖ్యకారణము ఏమిటని మీరు ఆలోచించారా?

"... ఇతడు నీతో కూడ పోవలెనని నేను ఎవనిగూర్చి చెప్పుదునో వాడు నీతో పోవలెను; ఇతడు నీతో పోకూడదని యెవనిగూర్చి నీతో చెప్పుదునో వాడు పోకూడదని గిద్యోనుతో సెలవిచ్చెను". (న్యాయాధిపతులు 7:4) అని ప్రభువు అన్నదే ఎటువంటి పదునైనటువంటి ఆయుధములను చూడకుండా. గిద్యోను ప్రభువునే ఆనుకొన్నారు. దీని ఫలితమే, అతిపెద్ద సైన్యము గిద్యోను సైన్యమునకు ముందుగా కలతచెందినది.

ప్రియమైన యవ్వనస్తులారా! 'ఎవరితో నేను మెలగాలి, ఈ విషయములో నేను ఎటువంటి నిర్ణయము తీసుకునేది? వీరికి నేను ఏమి సమాధానమివ్వాలి? నేను ఉండే స్థలములో ఎలా సాక్ష్యంగా జీవించాలి?" అనేటువంటి చాలా ప్రశ్నలు ప్రతిరోజు మనము ఎదుర్కొంటూ వస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో, మీరు ప్రతిసారి స్వతహాగ నిర్ణయం తీసుకుని సోలిపోవుచున్నారా? లేదా ప్రతిసారి ఆయనతో సూచనలను అడిగి సరియైన వాటిని చేయుచున్నారా? అని కొంచెం ఆలోచించండి!

ఎందుకనగా, గిద్యోను సైన్యము ప్రభువు ఆలోచనకు చెవియొగ్గి, ప్రభువును ఆనుకొని, చేతిలో దివిటీలను, కుండలను బూరల ద్వారా యుద్ధరంగంలో నిలబడ్డారు. ఎటువంటి విషయము జయముతో ముగించుటకు లోబడుట చాలా అవసరము.

దీనిని చదువుచున్న ప్రియమైన యవ్వనస్థులారా! ప్రభువు నీ వద్ద మాట్లాడుటను గమనించుటతో పాటు దానికి లోబడుటకు నీ వల్ల ఆగిపోకుండా అవుతున్నదా? ఆనాడు గిద్యోను సైన్యము ప్రభువుకు లోబడి కుండలను బ్రద్దలు కొట్టి బూరలను ఊదినప్పుడు, సర్వశక్తిమంతుడైన మన ప్రభువు ఏమి చేశారు చూడండి! తమ ప్రజలైనటువంటి ఇశ్రాయేలీయులను ఎదిరించి వచ్చిన సైన్యము ఒకరి ఖడ్గమును ఒకరికి వ్యతిరేకముగా లేవనెత్తారు. ముగింపులో ఆ గొప్ప సైన్యము, కేవలం 300 మందికి ముందుగా ఓడిపోయింది! యుద్ధములో ఇశ్రాయేలీయులు జయించారు!

దీనిని చదువుచున్న యవ్వన హృదయములారా! జయము కలిగిన జీవితమును జీవించుటకు ఈ రోజే అన్ని పరిస్థితులలోను ప్రభువును ఆనుకొని యుండుటకు తీర్మానించుకొన్నారా? "నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు......" (యెషయా 54:17).

# ప్రార్థించే హస్తముతో

## నర్సులు



- ఇండియాలో సుమారు 33.41 లక్షలమంది నర్సులు ఉన్నారు.
- ఇండియాలో గల 8,692 నర్సింగు కళాశాలలు మూలముగా ప్రతిసంవత్సరము 3 లక్షల నర్సులు తర్ఫీదు పొందుచున్నారు.
- ప్రపంచ పర్యావరన సంస్థల కట్టుబాట్లప్రకారము ఇండియానుండి 43 లక్షల మంది నర్సులు అవసరమవుతున్నారు.
- తక్కువ వేతనము ఎక్కువ పనులు మరియు తక్కువ మర్యాదతో నడిపింపబడుట ఇండియాలో గల నర్సులు విదేశాలకు వెళ్ళుటకు ప్రధానమైన కారణముగా ఉన్నది.
- అమెరికా, బ్రిటన్ మరియు గల్ఫ్ దేశములలోనికి ఇండియా నర్సులు అత్యదికముగా ఆహ్వానము ఉండుటవలన చాలా మంది అక్కడ పని చేయుటకు వెళ్ళుచున్నారు.

## రక్షణశాఖ



- ఇండియాలో 13.765 పోలీసు కార్యాలయాలు కలవు.
- ఇండియా రక్షణ శాఖా కార్యాలయాలలో సుమారు 20,91,488 మంది అధికారులు పనిచేయుచున్నారు.
- ఇండియాలో సుమారు 2,15,504 మంది స్త్రీలు రక్షణ శాఖలో పనిచేయుచున్నారు.
- రక్షణశాఖలో 5,31,737 ఖాళీపోస్టు భర్తీకాకుండా ఉన్నాయి.
- దేశంలో మహిళా పోలీసులు అత్యధికంగా ఉన్న రాష్ట్రం తమిళనాడు, ఢిల్లీ కన్నా తమిళనాడులో 6% మహిళా పోలీసులు అధికంగా ఉన్నారు అని గణాంకాలు తెలియజేస్తున్నాయి.

## భారతదేశంలో ఎన్నికలు



- ఇండియాలో 28 రాష్ట్రములు, 8 యూనియన్ ప్రదేశములు కలవు.
- 543 నియోజకవర్గాలలో 543 అభ్యర్థులు పోటీపడుచున్నారు.
- సుమారు 91 కోట్లమంది ఓటర్లు ఓటు వేయనున్నారు.
- 8 జాతీయ రాజకీయపార్టీలు మరియు 54 ప్రాంతీయ రాజకీయ పార్టీలు కలవు.
- ఇండియా యొక్క 18వ ఎన్నికలు 2024వ సంవత్సరము మే నెల జరుగును.

## మత్తుమందు అలవాటు



- ప్రపంచ దేశాలలో మందులను వాడేవారి సంఖ్య గడచిన 10 సంవత్సరాలలో 22% ఎక్కువయింది.
- ఇండియాలో 3.1 కోట్లమంది గంజాను ఉపయోగిస్తున్నారు. 2.3 కోట్లమంది ఓపియమ్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలను వాడుతున్నారు.
- 8.5 లక్షలకు పైగా మత్తు పదార్థాలను సూది ద్వారా తమ శరీరములో ఎక్కించే అలవాటు అధికమయ్యింది.
- మన దేశములో పాఠశాలలో చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులు 18% మంది మత్తుపదార్థాలను వినియోగించే అలవాటు కలవారు.
- గంజా, ఓపియమ్, హెరాయిన్, సారాయి వంటి మత్తు పదాథాలను వినియోగించుట వలన ఇండియాలో ఒక గంట సేపటికి ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారు.

# జూలై 2023

Prayer : Benital



**ప్రార్థనా అంశములు**

1. ఇండియాలో గల 33.41 లక్షలమంది నర్సుల కొరకు ప్రార్థించుదాం.
2. ప్రతి సంవత్సరము తర్ఫీదు తీసుకునే నర్సులకు తగిన ఉద్యోగవకాశాలు దొరుకునట్లు ప్రభుత్వము మరియు ప్రైవేటు ఆసుపత్రులు చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
3. ఇండియాలో ఉండే నర్సుల కొరత తీరునట్లు ప్రార్థించుదాం.
4. నర్సులకు కనబడే పని ఒత్తిడి మానసిక ఒత్తిడి మరియు పరిశుభ్రత కొరత సమస్యలకు తగిన చర్య తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
5. విదేశాలకు పనికొరకు ప్రయత్నిస్తున్న నర్సులకు తగిన జీతము ఇచ్చునట్లు ఇండియాలోగల ఆసుపత్రులలో ఉద్యోగ అవకాశాలు దొరుకునట్లు ప్రార్థించుదాం.



**ప్రార్థనా అంశములు:**

1. ఇండియాలో గల సుమారు 21 లక్షల మంది రక్షణశాఖ అధికారుల భద్రతకొరకు ప్రార్థించుదాం.
2. సుమారు 21 లక్షలమంది రక్షణశాఖ అధికారులకు ప్రభువు మంచి జ్ఞానమును, వివేకమును ఇచ్చుటకు ప్రార్థించుదాం.
3. కేంద్ర చట్టము మరియు న్యాయశాఖ మంత్రి శ్రీ. అర్జున్ రామ్ మెఘ్వాల్ గారికి దేవుని భద్రత, జ్ఞానము కలుగునట్లు ప్రార్థించుదాం.
4. అన్ని రక్షణ శాఖ అధికారులు నిజాయితీగా, స్వార్థములేకుండా పనిచేయునట్లు ప్రార్థించుదాం.
5. రక్షణ శాఖలో కనబడే ఖాళీస్థలములు భర్తీచేయబడునట్లు, రక్షణ శాఖ అధికారులు పనిచేయించే శాతం తగ్గించబడునట్లును, మనశ్శాంతి కలుగునట్లును ప్రార్థించుదాం.



**ప్రార్థనా అంశములు:**

1. ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ రాజీవ్ కుమార్, ఎన్నికల అధికారి శ్రీ అనూప్ చందీరా పాండే మరియు శ్రీ అరుణ్ గోయల్ వారికి దేవుడు తగిన జ్ఞానమును అనుగ్రహించునట్లు ప్రార్థించుదాం.
2. 2024వ సంవత్సరము జరుగబోవు పార్లమెంటు ఎన్నికలలో దేవుని అధికారము కలుగునట్లు ప్రార్థించుదాం.
3. ఎన్నికలకు సిద్ధపడే పార్టీలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాలుపంచుకోకుండా ఉండుటకు ప్రార్థించుదాం.
4. ఓట్లు వేయనున్న 91 కోట్ల ఓటర్లకు సరైన విధంగా తమ ఓట్లను వేయునట్లు, దేవుని జ్ఞానము కలుగునట్లు ప్రార్థించుదాం.
5. పోటీపడు 543 అభ్యర్థులకు 543 నియోజకవర్గాలలో గల లోపాలను చూసి సరిచేయునట్లు ఎన్నికల హామీలను నెరవేర్చునట్లు ప్రార్థించుదాం.



**ప్రార్థనా అంశములు:**

1. మత్తుకు బానిసయైనటువంటి ప్రజలు విడిపింపబడునట్లు ప్రార్థించుదాం.
2. మత్తును ఎక్కువచేయుట కొరకు సూదిని ఉపయోగించువారు మారుమనస్సు పొందునట్లు ప్రార్థించుదాం.
3. మత్తుకు బానిసగా యున్న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు దాని నుండి బయటపడుటకు ప్రార్థించుదాం.
4. మత్తుకు బానిసగా చేసి, ఆత్మహత్యకు ప్రేరేపించే దురాత్మలు బంధింపబడునట్లు ప్రార్థించుదాం.
5. గంజా, ఓపియమ్, హెరాయిన్, సారాయి వంటి మత్తు పదార్థాలను ప్రభుత్వము నిషేదించాలని ప్రార్థించుదాం.

# ప్రభువును ఆనుకొని యుండినవారు!

## యెహోషాపాతు రాజు



మోయాబీయులును, అమోనీయులును మెయోనీయులలో చాలా మంది మనుష్యులు యెహోషాపతుకు విరోధముగా యుద్ధము చేయుటకు వచ్చారు. ఇక్కట్లు కలిగిన ఈ పరిస్థితిలో తన దేశమంతటికి ఉపవాసమును ప్రకటించి ప్రభువుయొక్క ఆలయములో ప్రజలను రప్పింపజేసి, దేవుడిని చూసి, మొఱ్ఱపెట్టారు. అప్పుడు ఒక లేవీయుడు మీద ప్రభువు యొక్క ఆత్మ దిగి, యుద్ధమును చేయువారు మీరు కాదు దేవుని సైన్యములో వీరులు యుద్ధము చేయుటకు కాకుండా బయలుదేరునప్పుడు ప్రభువైన (2 దినవృత్తాంతములు 20:21) దేవుడిని ఆనుకొనియుండుడీ అప్పుడు ధృఢముగా నిలబడెదరు అని చెప్పి పంపుచున్నారు. ఆ పాటపాడువారు సంతోషముగా దేవుడిని పొగడి శబ్దముతో పాడుటకు ప్రారంభించినప్పుడు దేవుడు తన ప్రజలకొరకు యుద్ధము చేసెను. మోయాబీయులును, అమోనీయులును సేయీరు మన్యవాసులు ఒకరికి విరోధముగా ఒకరి లేచి వారు నరికి చంపబడ్డారు. (2 దినవృత్తాంతములు 20వ అధ్యాయము).

## అబీయా



యెరూషలేములో 3 సంవత్సరములు రాజ్యమేలెను. అబీయాకు, యెరోబాముకు యుద్ధము జరిగెను. అబీయా తన సైన్యములో 4 లక్షలమంది బలవంతులైనటువంటి వీరులను యుద్ధములో పాలుపంచుకొనజేసెను. 8 లక్షలమంది వీరులతో యరోబాము, అబీయాతో యుద్ధము చేయుటకు తయారయ్యాడు. మా దేవుడైన ప్రభువు మేము లోబడెదము. కాని నీవు ఇశ్రాయేలీయులు ప్రజలు ప్రభువుకు లోబడకుండునట్లు ఆయనను వదలి దూరమయ్యారు. దేవుడు మాతో ఉన్నాడు. మీ దేవుడైన ప్రభువుకు వ్యతిరేకముగా యుద్ధము చేస్తే అది మీకు విజయము నివ్వదు అని అన్నాడు. కాని యరోబాము ఒక గుంపును అబియా సైన్యమునకు వెనుక వైపు పంపాడు. యరోబాము యుద్ధవీరులు అబీయా యుద్ధవీరులు సరికిసరిగా నిలబడి ముందు వెనుక నిలబడి యుద్ధముచేయుట చూసిందే, యూదులు ప్రభువుకు మొఱ్ఱపెట్టారు. ప్రధానయాజకులు బూరలను ఊదువారు. అబీయా సైన్యము ఆర్భటించిరి దేవుడు యరోబామును ఓడించారు. అబీయా యుద్ధసైన్యము యరోబాము యొక్క ఇశ్రాయేలు సైన్యములో వీరులు 5 లక్షలమంది వీరులను చంపివేశారు (2 దినవృత్తాంతము 13వ అధ్యాయము).

**ప్రియమైన యవ్వనస్థులారా! అబీయ తన పితరుల దేవుడైన ప్రభువును ఆనుకొనియుండకపోవుట వలన ఇశ్రాయేలు ప్రజలు ఓటమిపాలయ్యారు. యూదు ప్రజలు విజయమును పొందారు. ఇటువంటి క్లిష్టపరిస్థితిగా ఉండినను ప్రభువును ఆనుకొని నిలబడినప్పుడు విజయము నిశ్చయము!**

# ప్రభువును ఆనుకొనండి!

## ఆసా రాజు!



యూదా రాజైన ఆసా యెహోవా యొక్క మందిరమునుండి, రాజనగరునుడి బంగారమును, వెండిని తీసి, సిరియా దేశపు రాజగు బెన్హదదుకు పంపి ఒక సంధి చేసియున్నాడు. "నీవు బయెషాను తో ఓబెదేదుకు గల ఒప్పందమున ఒక ముగింపుకు తీసుకొని వచ్చినట్లయితే, అతను నాకు నష్టం కలిగించకుండా దూరమవును" అని సమాచారమిచ్చాడు. బెన్హదదు, ఆసా చెప్పిన ప్రకారము. అతడు సైన్యాధిపతిని పంపి ఇశ్రాయేలు నగరములను ముట్టడివేశాడు. ఇశ్రాయేలు నగరములు తాకిడికి గురవుటను బయెషా ఎరిగి, రామాలో కోటను కట్టుటను వదిలివేసెను. ఆసాయొద్ద హనానీ అనే జ్ఞానదృష్టిగలవాడు. "ఆసా నీవు సహాయము కొరకు సిరియా దేశపు రాజునే ఆదారం చేసుకున్నావు, నీ దేవుడైన ప్రభువును ఆనుకొనియుండలేదు. కాబట్టి సిరియా దేశపు సైన్యము నీ చేతులలో నుండి దూరమైపోయెను. కూషీయులును లూబీయులును బలము మిక్కిలి పెద్దదైన సైన్యము ఉండెను. చాల మట్టుకు రథములు, గుఱ్ఱములు వీరులు ఉన్నారు. నీవు సహాయమునకు ప్రభువును ఆనుకొనియుండినప్పుడు అతను వీరిని జయించునట్లుగా సహాయం చేసెను. నీవు ప్రభువును ఆనుకొనియుండక మూర్ఖముగా నడుచుకున్నావు. కాబట్టి ఇక మీదట నీవు యుద్ధములను ఎదుర్కొనెదవు' అనెను. ఆసా యొక్క ఏలుబడిలో 39వ సంవత్సరము అతని కాలిలో మిక్కిలి మోసకరమైన రోగము కలిగినప్పుడు కూడ అతను ప్రభువును నమ్మకొనక, వైద్యులను నమ్ముకొనెను. ఆసా తనయొక్క 41వ సంవత్సరమున మరణించాడు (2 దినవృత్తాంతములు 16వ అధ్యాయము)

**ప్రియమైన యవ్వనస్థులారా! ఆసా ప్రభువును ఆనుకొనియుండినప్పుడు, పెద్ద సైన్యమును కూల్చగలిగెను, కాని మూర్ఖమైన పనివల్ల ప్రభువును ఆనుకొనక యుండక పోవుటవలన అనేకమైన యుద్ధములను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభువును మనము ఆనుకొని యుండునప్పుడు కదిలింపబడము.**

## సమ్సోను!



దేవదూతలుద్వారా ముందుగా తెలియజేయబడి జన్మించినవాడే సమ్సోను. పుట్టినప్పటినుండి నాజీరు వ్రతము చేయబడినవాడు. ప్రభువు యొక్క ఆత్మ ఆయనలో ఉన్నందువల్ల 300 తోడేళ్ళను పట్టి వాటి తోకలను నిప్పుకర్రలతోకట్టి పిలిష్తీయుల యొక్క పంటలను నాశనము చేశాడు. గాడిద దవడఎముకతో 1000 మందికిపైగా చంపాడు. 3000 మంది ఫిలిష్తీయులను చంపాడు. ఇలాగే సంసోను ప్రభువును ఆనుకొని యుండినప్పుడు బలమును శాంతమును పొందుకొనియుండెను. ఇటువంటి పరిస్థితులలో దెలీలా అనబడే స్త్రీతో స్నేహముగా యుండెను. ఆమెతో ఫిలిష్తీయుల అధిపతులు సంసోను యొక్క బలము దేనివలన గలిగెను అని అడగమన్నారు. దెలీలా సంసోను రహస్యమును తెలుసుకొనుటకు చాలా సార్లు అడుగునప్పుడు. తన ప్రాణమునకు హాని అయినా కూడ పరవలేదు అని నిజము చెప్పియుండకూడదు. కాని నిజమే చెప్పాడు. సంసోను నోటి నుండి రహస్యము బయలువెళ్ళిన వెంటనే తన తలవెండ్రుకలు తీసివేయబడింది అతని కన్నులు పెరికివేయబడింది. రెండు ఇనుప సంకెళ్ళతో చెరశాలలో పిండి రుబ్బు పని చేశారు. సంసోను బలము ఆయనను వదిలిపోయింది. (న్యాయాధిపతులు 13-21).

**ప్రియమైన యవ్వనస్థులారా! ప్రభువుయొక్క బలమును ఆనుకొనియుండినప్పుడు వేటాడుటకు వచ్చిన సంహాన్ని చంపిన సంసోను, ప్రభువును వదలి వెళ్ళినప్పుడు బలమును కోల్పోయాడు. సంసోను లాగ ప్రభువును వదలి బలమును కోల్పోకుండా, ఆయనను ఆనుకొని జీవించునప్పుడు క్రొత్త బలము దొరుకును!.**

# పట్టాలు

## ఉజ్జీవ పందేము!



**'పట్టాలు' అనే ప్రారంభము ద్వారా ప్రతినెల దేవునికొరకు పరుగెత్తినవారిని గురించి, మారదాను పరుగుపందెము వీరుల గురించి చూచుచున్నాము. దేవుని సేవకుల తీవ్రమైన పరుగు దేవుని ప్రజలకు విడుదలను ఆశీర్వాదమును ఇచ్చి. ఈ అంత్యదిన ఉజ్జీవముకొరకు తెలుసుకొనబడిన మన ద్వారా అనేకులు విడుదలపొందుటకును, ఆశీర్వదింపబడవలెనంటే మనము కూడ వేగంగా పరిగెత్తాలి, చర్యలో చూపాలి. కాని కొన్ని సందర్భములలో సమస్యలు, పోరాటములు మరియు వెనుకబాటుతనములు అనేటువంటివి మన పరుగును అడ్డగిస్తున్నాయి. అదిమాత్రమే కాకుండా తప్పుడు మార్గములో పరిగెత్తిస్తున్నాయి. ఈ అడ్డంకులను ఎదుర్కొని దేవునికొరకు ఉజ్జీవములో ఎలా పరుగెత్తుట అనునది చూద్దాము.**

1960వ సంవత్సరము రోమ్ నగరములో జరిగిన ఒలింపిక్ల మారథాన్ పరుగు పందెంలో ఐతియోపియా దేశమునకు చెందిన అబీబి మిగిలా అనేటువంటి పోటి దారుడు పాలుపంచుకున్నాడు. అంతవరకు ఐతియోపియా దేశము ఒలింపిక్లో ఎటువంటి పథకము గెలిచిందిలేదు. అందరి ఎదురుచూపు అమెరికా, బెల్జియమ్ మరియు బ్రిటన్ దేశపు వీరుల మీదనే ఉన్నింది. అప్పుడు హఠాత్తుగా అబీబి మికిలా పరుగెత్తుట కొరకు తీసుకున్న shoeలు తన పాదములకు సరిగా కుదరక పోవటము చేత, ఆయన వట్టి పాదములతో పరుగెత్తవలసిన పరిస్థితి ఏర్పడింది. మారథాన్ పోటి మిట్టా మధ్యాహ్నము ప్రారంభించినందువల్ల ఎండతాకిడి అధికముగా ఉనింది. ఇన్ని అడ్డంకులు మికిలాకు ఏర్పడినప్పటికి దేనిని లెక్కచేయకుండా, విజయము కొరకు పరుగెత్తారు. చివరగా ఆపోటిలో ప్రపంచ సాధన చేసి బంగారు పథకమును గెలుచుకున్నారు. ఇంతవరకు మారథాన్ పోటీలో ఇంత దూరాన్ని ఇంత తక్కువ సమయములో ఎవరు పరిగెత్తిందిలేదు. అతనే దక్షిణాప్రికాలో బంగారు పథకము సాధించిన మొదటివీరుడు అన్న చరిత్ర సృష్టించాడు. అబీబి మికిలా తన పరిస్థితిని చూచి సోలిపోయి యుంటే ఇంత గొప్ప సాధన చేసియుండేవాడుకాదు. ఎలాగైనా సాధించి తన దేశమునకు గర్వము



చేర్చవలెనని పట్టువదలనితత్వము ఇతనిని చరిత్ర పుస్తకములో స్థానము కలుగునట్లు చేసింది.

అబీబి మికిలాను గురించి చదువుచున్నప్పుడు, ఎస్తేరు గ్రంథము 8:10లో వ్రాయబడినట్లు 'గుఱ్ఱములపైన, వేగవంతమైన ఒంటెలపైన, గాడిదలమీద ఎక్కి వెళ్ళిన అచ్చెగాండ్రులు' గుర్తుకు వస్తున్నారు. హామాను యొక్క కుతంత్రమువల్ల యూదులను నశించునట్లు రాజుయొద్దనుండి ఆజ్ఞబయలు వెళ్ళింది. 127 రాజ్యములకు వెళ్ళింది, కాని ఎస్తేరు మరియు మొర్దెకై యొక్క ప్రార్థనవల్ల విషయము మార్చబడి వారికి రావలసిన నాశనము ఆపబడింది, అయినను ఇంకా పని పూర్తికాలేదు. 127 దేశములకు, 'యూదులకు విధింపబడిన శిక్ష ఆపబడింది' అన్న శుభసమాచారము వారివారి భాషలలోను నిర్దేశించిన

రోజులలోపు చేరవలెను. లేనియెడల యూదులు నశించి పోవుదురు ఇందుకొరకే షూషను కోటనుండి అంచెగాండ్రలు పంపబడ్డారు. వారియొక్క వేగమైన పరుగు దేవుని ప్రజలను నాశనమునుండి కాపాడింది. వారు ఎలా కార్యము చేసియుందురు.

## రాజుయొక్క అవసరతను గ్రహించి పనిచేశారు:

సాదారణంగా మనము చూసే, వినేటువంటి అంచెగాండ్రకు (Postman) చాలా ఉత్తరాలు వస్తుంది. కాని వారు చేతిలోనుండి ఉత్తరము యొక్క అవసరత వారికి తెలియదు, అది దేని కొరకు వ్రాయబడింది ఎవరి వద్దకు వెళ్ళబోతుంది అని తెలియదు. చిరునామ సక్రమంగా ఉంటే తీసుకెళ్ళి చేరుస్తారు. లేదంటే దానిని వెనుకకు పంపివేసారు. కాని ఈ అంచెగాండ్రకు అలాగుకాదు; వారు ఏ పనికొరకు వెళ్ళుచున్నారు అని, వారు తీసుకుని పోయే వార్త ప్రాముఖ్యత ఏమిటని వారిని పంపిన రాజుయొక్క అవసరతను గ్రహించి, వేగముగా పనిచేస్తారు. వారి చేతిలోనుండి సమాచారమును సరైన స్థలములో, సరైన సమయములో తీసుకెళ్ళి చేర్చువరకు విశ్రాంతి తీసుకొని ఉండరు. ఈ అంత్యదినాలలో మనము త్వరత్వరగా వెళ్ళి ప్రకటించవలసిన సువార్త ఉంది. మన యేసు త్వరగా రాబోవుచున్నాడు, ఆయన ఆలస్యము చేయడు (హెబ్రీయులకు 10:37).

ఆయన రాకడకు ముందుగా ఈ రాజ్య సువార్త భూమియందంట సాక్ష్యముగా చెప్పబడును. ఈ సువార్త ప్రకటించక బడకపోవుటవలన పెక్కుమంది ప్రజలు ఈ రోజు నరకములో కూపములో ఉన్నారు. కాబట్టి ప్రభువు యొక్క హృదయములో ఉండు భారమును గ్రహించి పనిచేయుటకు అర్పించుకొందము. ఒక వేళ సువార్త ప్రకటించుటకు ఆలస్యమయినట్లయితే, మన ప్రజలకు పెద్ద నాశనము ఏర్పడును, సువార్తను ఎరిగికూడ దానిని చెప్పకుండా ఉండినట్లయితే నింద మనలను వెంటాడును కదా? “దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు” (ఎఫెసీయులకు 5:16).



## బీజాశ్వములును, పరుగులును, గాడిదలును:

అంచగాండ్రలు సమాచారాన్ని పొందిన వెంటనే, వేగముగా వాటిని తీసుకెళ్ళుటకు, రాజుయొక్క పనికొరకే ప్రత్యేకముగా సిద్ధపరచబడి. వేగముగా పరుగెత్తే గుఱ్ఱములు, గాడిదలు మరియు ఒంటెలు ఇవ్వబడింది. సాధారణ గుఱ్ఱములు, ఒంటెలు పనిని చేయరాదు. దాని కొరకు ప్రత్యేకముగా శిక్షణ తీసుకుంటే మాత్రమే ఎటువంటి పరిస్థితులలోను సోలిపోకుండ వెళ్లవలసిన స్థలమునకు ఆలస్యములేకుండా వెళ్ళనవుతుంది.

మనయొక్క చేతిలో సువార్త ఉండినను, దానిని వేగముగా అలసిపోకుండా తీసుకొని వెళ్ళుటకు మనకు ఒక బలము అవసరము, అభిషేకము అవసరం, అది ఉంటే మాత్రమే ఈ అంత్యదినాలలో మనవల్ల తీవ్రముగా పరిచర్య చేయనవుతుంది. ఈ పరిశుద్ధాత్మ యొక్క బలము, అభిషేకము మనకున్నదా? అలా లేనట్లయితే దానిని అడిగి పొందుకొందాం. ఈ రోజు సువార్తను ప్రకటించుటకు నిన్ను అప్పగించుకుంటే వరములతోను, బలముతోను నింపి నిన్ను ఉపయోగించును. ఆయన మన దూతలను వాయువులగాను, సేవకులను నిప్పుగాను, జ్వాలగాను మార్చియున్నాడు. (హెబ్రీయులు 1:7).

ప్రియమైన యవ్వనస్థులారా! దేశమంత పాపములో, శాపములో నశించుచున్న కోట్లకొలది ఆత్మలకు తీవ్రముగా సువార్తను ప్రకటించు అంచగాండ్రను దేవుడు వెదకుచున్నాడు. దీనిని చదువుచున్నప్పుడు, ఒకవేళ ప్రభువు మీతోకూడ మాట్లాడినట్లయితే నీ జీవితమును ఆయన పనికి అప్పగించుకో! రాబోవు మహా ఉజ్జీవములో దేవునికొరకు గొప్ప కార్యములను చేయుటకు బయలుదేరు!

**“అప్పుడు – నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను-చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా” (యెషయా 6:8).**







# Coffee with పాత్రికేయుడు

## నీనెవె రాజు

పరిశుద్ధ గ్రంథములో పేరు సూచించబడకుండా రాజ్యమునేలే స్థలమునుండి తెలియజేయబడిన రాజులలో నీనెవె రాజును గుర్తించవలసిన వ్యక్తి. పాత నిబంధన కాలములో జీవించిన చాలా రాజులలో పాప జీవితములో ఉండినప్పుడు, చాలామంది ప్రవక్తలు లేదా దైవజనుల ద్వారా హెచ్చరించబడెను. కొంతమంది రాజులు హెచ్చరికను తృణీకరించి ప్రవక్తలను దండించి లేదా హత్యచేసిన సంఘటనలు లేఖనములో వ్రాయబడింది. కాని నీనెవె యొక్క రాజు ప్రత్యేకమైనవాడు నశించే వార్త చెవిలో పడినవేంటనే, ప్రభువు కోరుకున్న తగ్గింపుని ధరించుకొని, తాను మాత్రమే కాకుండా తన ప్రజలు అందరుకాకుండా జంతువులు కూడా దేవుని దయకు బ్రతిమాలుటకు నేర్పించెను. మొత్తము నగరమును నాశనమునుండి తప్పించెను. ఇటువంటి గొప్పతనముగల నీనెవె రాజు వద్దనైన సంభాషణను ఊహా బాగమును క్రింద చూద్దామా?

**పాత్రి:** వందనములు రాజా!

**నీ.రాజు:** వందనము.

పాత్రి: రాజా, మిమ్ములను గురించి ఈ నగరమును గురించి చెప్పండి.

**నీ.రాజు:** లక్షా ఇరవైవేలపైగ గల మనుష్యులు చాలా మృగాలు నివసించిన నీనెవె పట్టణమును పరిపాలించిన రాజును నేను. నీనెవె అనునది అష్షూరీయుల పట్టణముయొక్క రాజధానిగా ఉండిన పాతకాలపు నగరము. ఇది టైగ్రీసు నది తీరమున బబులోనుకు 280 మైలు ఉత్తరాన ఉన్నది. దాని అందములోను, పొందికలోను, తోటలతోను పేరుపొందిన నీనెవె మూడురోజుల ప్రయాణము విస్తీర్ణముగా చాలా పెద్దదైన నగరముగా నున్నది.

**పాత్రి:** ఇంత సమృద్ధియైన, లెక్కలేనంత మృగములు జీవించే స్థాయికి ప్రకృతి అనుకూల నగరమునకు 'నశింపజేయు వార్త' – ఎందుకు ఎవరిద్వారా పలుకబడింది?

**నీ.రాజు:** నగరము సమృద్ధి కలిగినదే. కానినివసించిన జనులు దుర్మార్గమైన, మృగమువంటివారు, పద్ధతిలేనివారిగా ఉండినారు. నీనెవె ప్రజలయొక్క అక్రమము మిక్కిలి ఎక్కువయి దేవుని సమూహమునకు చేరి పాపము నిమిత్తము వచ్చు అడ్డంకులను

ప్రవచనముగా, రెండవసారిగా యరోబాముయొక్క కాలములో (2 రాజులు 14:25) ఇశ్రాయేలుయొక్క ఉత్తర దేశపు ప్రవక్తయైన అమిత్తా యొక్క కుమారుడైన యోనా ద్వారా తెలుపబడింది. యోనా, గలిలేయాలోగల నజరేతుకు రెండు మూడు మైళ్ల దక్షిణములోగల గాత్హేపెరు ఊరికి చెందినవాడు.

**పాత్రి:** యోనా ప్రవక్త హెచ్చరించిన వెంటనే మీరును మీ యొక్క ప్రజలు ఏమి చేశారు?

**నీ.రాజు:** అంతవరకు నేను నా ప్రజలును మా ఇష్టప్రకారము జీవించుచుండినను, 'ఇంకా 40 రోజులు ఉంది; అప్పుడు నీనెవె తలక్రిందులవుతుంది' అని యోనా ప్రవక్త హెచ్చరించినవెంటనే, మా ప్రజలు దేవుడిని విశ్వసించి ఉపవాసము చేశారు. పెద్దవారు మొదలుకొని చిన్నవారి వరకు గోనెపట్ట కట్టుకొనిరి. మూడురోజులు ప్రయాణదూరమంత నీనెవెలో ఒక రోజు ప్రయాణదూరములో గల ప్రజలకు మాత్రమే యోనా హెచ్చరిక వార్తను ప్రసంగించారు. అదేమనగా ప్రజలలో మూడింటిలో ఒక వంతు ప్రజలకు మాత్రమే ప్రకటింపబడియుండగనూ, హెచ్చరిక వార్త అడవీ నిప్పులాగ మారి మొత్తం నగరమునకు ప్రాకింది. నా చెవికి కూడ చేరింది, ఇశ్రాయేలు దేవుడు కనికరముగలవాడు అయినందువల్ల నన్ను తగ్గించుకొని సింహాసనమును వదలి బూడిదను వేసుకొని కూర్చొన్నాను. రాజ వస్త్రమును తీసివేసి గోనెపట్ట కట్టుకొంటిని.

**పాత్రి:** తరువాత ఏమి జరిగింది? ఒక రాజుగా ఉండిన పరిస్థితిలో మీరు చేసిన పని ఏమి?

**నీ.రాజు:** తరువాత నా ప్రధానులతో ఆలోచనచేసి, నీనెవె అంతటా మనుష్యులు, మృగములు, పశువులు, గొఱ్ఱెలు ఏమి రుచి చూడకుండ, వాసన చూడకుండా నీళ్ళు త్రాగకుండ ఉండునట్లు, మనుషులు మృగములు అన్నింటిని రెండురోజులు మూసివేసి దేవుని వైపు ఎలుగెత్తి పిలుచుటకును, ఎవరికివారు తమతమ చెడుమార్గములను చేతులలోగల క్రూరత్వమును వదలి మారుమనస్సు పొందునట్లు ఆజ్ఞజారి అయ్యింది.

**పాత్రి:** మీ ప్రజలు లోబడ్డారా? తరువాత ఏమి జరిగింది?

**నీ.రాజు:** అవును, లోబడ్డారు. సొదొమ గొమొఱ్ఱా నశించింది మా పితరులు నేర్పియున్నారు. కాబట్టి నేను నా ప్రజలు చాలా భయపడ్డాము. అందరు ప్రజలు తమ చెడుమార్గమును వదలి మారుమనస్సు పొందారు. కాబట్టి దేవుడు తమ క్రియలను చూచి తమ క్రియలకు తగినవి చేస్తాను అని చెప్పియున్న హాని గురించి పశ్చాత్తాపపడి దానిని చేసియున్నారు.

**పాత్రి:** మీరు ఎదురుచూసియున్న నాశనమురాలేదు అన్న వెంటనే ఏమి గ్రహించారు?

**నీ.రాజు:** 40 రోజులలో నగరమే నశించును అని తలంచి మిక్కిలి చింతించి ఏడ్చి కుటుంబము కుటుంబముగా ఇంట్లోనే కూలబడి, చేయవలసిన కార్యములను అన్నింటిని చేసి రోజులను ఎంచుకొని యున్నాము. 40 రోజులు గడిచిపోయి కూడ నగరము నశించలేదు. అన్న విషయము గ్రహించిన తరువాత, మా ప్రాణములను నశించకుండా కృపతో కాచిన కనికరముగల తండ్రికి కోటానుకోట్ల కృతజ్ఞతలను చెల్లించాము. తరువాతనే మాకు ప్రశాంతంగా ఊపిరి ఆడింది. ప్రశాంతంగా భోజనము చేసి, ప్రశాంతముగా నిద్రపోయాము. మనుషుడు తాను చేసే పాపములోనే ప్రశాంతతను కోల్పోయి. నాశనమును భయము కలిగిన జీవితమును పొందుకుంటాడు. కాని పాపములను దేవునివద్ద ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును అనునది మా జీవితము ద్వారా బాగా తెలుసుకున్నాను.

**పాత్రి:** మంచి విషయములు చెప్పారు రాజుగారు! మీరు మా యవ్వనస్థులకు చెప్పదలచుకున్నదేంటి?

**నీ.రాజు:** యవ్వనస్థులారా మీరు ఎవరైనా ఏదైన తెలియకుండా పాపములో జీవించుచుండిన యెడల ఇప్పుడే దానిని దేవుని వద్ద ఒప్పుకొని వదిలిపెట్టండి. అది మీకు మంచిది. లేని యెడల మీ కన్నవారు/ఉపాధ్యాయులు లేద ఎవరైనా దేవుని పిల్లలు హెచ్చరిక వార్తలను చెప్పునప్పుడు మారుమనస్సు పొందండి. మాటిమాటికి గద్దించునట్లు తన ఇంటివారినే కఠినపరచువాడు సహాయములేకుండా క్షణములోనే నాశనమవును అని గ్రంథము హెచ్చరించుచున్నది. హెచ్చరించుటను గమనించి నడుచుకొనువాడు వివేకి అన్న గ్రంథ వాక్యమునుబట్టి వివేకముతో నడుచుకొనండి, అప్పుడు ఘనతపొందుదురు!

**పాత్రి:** ధన్యవాదములు రాజుగారు!

**నీ.రాజు:** ధన్యవాదములు సెలవుతీసుకుంటున్నాను.



# షమ్గరు

(సూచన: న్యాయాధి 3:31; 5:6-8)

**యెహోషువ తరువాత ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు అని కొంతమంది న్యాయాధిపతులను ప్రభువు అనుగ్రహించాడు. ఇద్దరు న్యాయాధిపతుల గురించి గడచిన నెలలో చూసాము. ఈ నెల మూడవ న్యాయాధిపతి అయిన షమ్గరు అనునతని గురించి చూడబోవుచున్నాము.**



## పరిచయము:

షమ్గరు అనాతు కుఅరుడు. షమ్గరు దినములలో ఆత్మీయ క్షీణత, ఆర్థికమందగమనము, శత్రువులను గురించిన భయమును దిగులు ఉండినను ఆయన వారి మధ్యలో దేవుని మనిషిగా జీవించుచువచ్చారు. (న్యాయాధిపతులు *5:5,6*)

## సాధన మరియు బలము

◂◂ షమ్గరు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు, ఫిలిష్తీయులతో యుద్ధము చేసి *600* మందిని మునుకోల కఱ్ఱతో *(దుక్కిటెద్దులతో పొలమును దునుతున్నప్పుడు, ఆవులను తరుముట ఉపయోగించే కర్రతో)* ద్వారా ఇశ్రాయేలీయులను రక్షించెను. షమ్గరు చేతిలో దీనిని తప్ప వేరే ఏ ఆయుధము లేకుండ ఉండియుండవచ్చును.

◂◂ ఆయన ఎద్దులను పెట్టి పనిచేయించే ఒక రైతుగా కూడా ఉండియుండవచ్చును.

◂◂ సాధారణముగా ఈ కర్రతో *600* మందిని చంపుట సాధారణ విషయము కాదు. దేవుని బలము తోడైతే తప్ప ఇది సాధ్యంకాదు.



## మనము నేర్చుకొన్న పాఠము

మన చేతిలో దేవుడు ఏమి అనుగ్రహించారో, దానిని ద్వారా దేవుడు మనలను బలముగా ఉపయోగించనవుతుంది.

మనకు అనుగ్రహించిన పనులను, బాధ్యతలలో నిజాయితిగా ఉన్నప్పుడు దేవుడు ఆయనయొక్క మంచి పనులకు మనలను ఉపయోగించనవుతుంది అనునది షమ్గరు జీవితము మనకు నెర్పించుచున్నది.

గ్రంథములో ఒకటి రెండు స్థలములలో షమ్గరు వ్రాయబడింది. మనము కూడ గుర్తు తెలియకుండా, ఎక్కడో ఒక మూలలో ఏదో ఒక పనిని లేద దేవుని పనిని చేస్తుండినను, న్యాయధిపతియైనటువంటి షమ్గరువలె మనపేరు కూడ ప్రభువుయొక్క గ్రంథములో స్థానము సంపాదించనవుతుంది. (గ్రంథ కథాపాత్ర: బెనటిన్)